


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 01-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 331 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### రాజీవ్ హత్య తరహాలో
## మోడీ హత్యకు కుట్ర

- మావోయిస్టుల లేఖలు దొరికాయి
- పోలీసులు వెల్లడి



ముంబై: రాజీవ్ గాంధీలా ప్రధాని నరేంద్ర మోడీ హత్యకు మావోయిస్టులు కుట్రపన్నారని, ఇందుకు సంబంధించి లేఖ దొరికిందని మహారాష్ట్ర పోలీసులు వెల్లడించారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో పాటు పుణెకు సమీపంలోని భీమా కొరెగావ్ గ్రామంలో జరిగిన హింస కేసులో విరసం నేత వరవరరావు సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి మహారాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

'అరెస్ట్ చేసిన పౌరహక్కుల నేతలకు, మావోయిస్టులకు సంబంధాలు ఉన్నట్లు రుజువులు ఉన్నాయి. మోడీ రాజ్‌ను అంతం చేసేందుకు రాజీవ్ గాంధీ తరహాలో మోడీని హత్య చేయాలని ప్రణాళికలు వేసినట్లు అరెస్టు అయిన పౌరహక్కుల నేతకు, మావోయిస్టులకు మధ్య లేఖల ద్వారా సంభాషణ జరిగింది. గ్రెనేడ్లు కొనుగోలు చేసేందుకు డబ్బులు ఇవ్వాల్సిందిగా ఆ లేఖ్లో ఉంది. పౌరహక్కుల నేతల దగ్గర నుంచి కొన్ని వందల లేఖలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.' అని తెలిపారు. ఆయన ఇంకా మాట్లాడుతూ.. అందులో కొన్ని లేఖలు అరెస్టయిన నేతలు, మావోయిస్టులకు మధ్య చేతులు మారాయని, అధికారుల దృష్టిని ఆకర్షించాలంటే ఏదో ఒక పెద్ద ప్లాన్ వేసేందుకు ప్రణాళికలు వేసుకున్నట్లు లేఖలో ఉందని, స్వాధీనం చేసుకున్న డిస్క్‌ల్లో ఒక రాకెట్ తరువాయి 2లో..

### తిరుపతిలో వెయ్యికోట్లతో
# టాటా క్యాన్సర్ ఆస్పత్రి

- 25 ఎకరాల స్థలంలో నిర్మాణం
- 376 పడకలతో నూతన ఆసుపత్రి ప్రారంభం
- రేడియేషన్ థెరపీకి ఇది హబ్‌గా మారుతుంది
- ఏపీ సీఎం చంద్రబాబు
- చంద్రబాబు, రతన్ టాటా భూమిపూజ



తిరుపతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో అత్యాధునిక వైద్యశాల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన జరిగింది. తిరుపతి వెంకటేశ్వర కేన్సర్ వైద్య, విజ్ఞాన సంస్థ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టాటా ట్రస్ట్ ఛైర్మన్ రతన్ టాటాతో కలిసి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. వెంకటేశ్వర జంతు ప్రదర్శన శాల సమీపంలో ఈ వైద్యశాలను టాటా ట్రస్ట్ నిర్మిస్తోంది. టీటీడీ కేటాయించిన 25ఎకరాల స్థలంలో రూ.1000కోట్లతో ఈ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. మొత్తం వెయ్యి పడకలకు గానూ తొలి దశలో 376 పడకలతో ఈ ఆస్పత్రిని ప్రారంభిస్తారు. ఈ ఆస్పత్రి ద్వారా రోగులకు క్యాన్సర్ చికిత్సతో పాటు దేశంలోని టాటా క్యాన్సర్ చికిత్స కేంద్రాల పరిధిలో పరిశోధనలు చేపడతారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, టీడీపీ నేతలు, టీటీడీ ఛైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, ఈవో అనిల్ సింఘాల్ హాజరయ్యారు. క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటుకు చొరవ చూపిన టాటా ట్రస్ట్‌కు చంద్రబాబు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రభుత్వాలు చేయలేని పనిని టాటా ట్రస్ట్ చేస్తోందన్నారు. తరువాయి 2లో..

### వరద బాధితులకు
## కేరళ సీఎం వరాలు

- గృహోపకరణాల కొనుగోలుకు వడ్డీలేని రుణాలు
- విదేశాల నుంచి విరాళాలను సేకరించండి
- విరాళాల సేకరణకు 11న ప్రత్యేక కార్యక్రమం
- ముఖ్యమంత్రి పినరయి విజయన్

న్యూఢిల్లీ: కేరళ వరద బాధితులకు వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నట్టు ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. గృహోపకరణాలు కొనుగోలు చేసేందుకు ఒక్కో కుటుంబానికి రూ.1 లక్ష చొప్పున రుణాలు ఇస్తామనీ... చిన్న తరహా వ్యాపారుల కోసం రూ.10 లక్షల వరకు సమకూర్చుతా తరువాయి 2లో..




### బాబు పాలనలో
## మైనారిటీలకు రక్షణ కరవు

- నియంతలా పాలన సాగిస్తున్న బాబు
- మైనారిటీ ఓటు బ్యాంకుకు టీడీపీ గేలం
- ముస్లిం ఓట్లకోం సీఎం మొసలి కన్నీరు
- వెకాపా మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర అధ్యన కమిటీ సభ్యులు ఐహెచ్ ఫారూకీ



విశాఖపట్నం: వైకాపా మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర అధ్యన కమిటీ సభ్యులు ఐహెచ్ ఫారూకీ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు పాలనలో ముస్లిం మైనారిటీలకు రక్షణ కరువవుతున్న పరిస్థితులు ఉన్నాయని వైఎస్ఆర్ సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియ రాష్ట్ర అధ్యన కమిటీ సభ్యులు ఐహెచ్ ఫారూకీ అన్నారు. శుక్రవారం ఉదయం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరు సభలో తమ కష్టాలను, తరువాయి 2లో..

### ఢిల్లీలో సుమారు
## 6 లక్షల మంది తెలుగు వారే

**ప్రవీణ్ ప్రకాష్, ఐఎఎస్, రెసిడెంట్ కమిషనర్, ఏపి భవన్, న్యూఢిల్లీ**




విశాఖపట్నం: ఢిల్లీలో సుమారు 6 లక్షల మంది తెలుగు వారు ఉన్నారని వారందరూ ఆంధ్ర ప్రదేశ్‌లో వివిధ జిల్లాల నుండి వచ్చిన వారేనని వారికి ఆయా జిల్లాల విశేషాలు, అభివృద్ధి, సమస్యలు మొదలగు వాటన్నిటిలో పాలు పంచుకోవడానికి గాను కృషి చేయాలని ఢిల్లీ ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ కోరారు. శుక్రవారం వారు ఆంధ్రప్రదేశ్‌లోని సమాచార శాఖ జిల్లా అధికారులతో ఈ విషయమై వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. తరువాయి 2లో..




## ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు!

- 10 నుంచి డోర్ స్టెప్ డెలివరీ సర్వీసెస్
- దీనితో అవినీతి తగ్గుముఖం
- సేవలకు నామమాత్రపు రుసుము వసూలు
- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్



ఢిల్లీ: ఢిల్లీలో దాదాపు 100 వరకూ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకే తీసుకెళ్లే కొత్త పథకాన్ని ఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించనుంది. సెప్టెంబరు 10 నుంచి వివిధ రకాల ప్రభుత్వ సేవలు నేరుగా ప్రజల ఇళ్ల వద్దకు చేర్చే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ తరువాయి 2లో..



# సమస్యలను గుర్తించేందుకే గ్రామదర్శిని

నర్సీపట్నం :సమస్యలను గుర్తించేందుకే గ్రామదర్శి కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర అన్నారు. శుక్రవారం నర్సీపట్నం 8వ వార్డులో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ అనిత తనయుడు, టీడీపీ యువనాయకుడు దొరబాబు(వరుణ్) పాల్గని వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల వద్దనుండి విన్నపాలు స్వీకరించి వాటి త్వరితగతిన పరిష్కరించవలినదిగా అధికారులకు సూచించారు. వార్డులోని నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ చేరాలన్నారు. పింఛన్లుకు అర్హులైన ఉంది దరఖాస్తు చేసుకొని వారు ఎవరైనా ఉన్నట్లైతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు చైర్మన్ రుత్తలచినరమణ, నరెడ్ల వెంకటేష్, చెరుకూరి సత్యనారాయణ, 8వ వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సుబ్బాలమ్మ ఆలయంలో 'సామూహిక వరలక్ష్మీ వ్రతాలు'



అమలాపురం: పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుబ్బాలమ్మ, నూకాలమ్మ, రాజ్యలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం శ్రావణ శుక్రవారం రోజు 'సామూహిక వరలక్ష్మీ వ్రతాల' తో కళకళలాడింది. అమ్మవారి నామస్మరణలతో ఆలయం మార్మోగింది. స్త్రీలకు అత్యంత ప్రీతికరమైన ఈ వ్రతాలో పాల్గొనేందుకు దేవాదాయ శాఖ అంచనాలకు మించి మహిళలు పోటెత్తి మరీ సామూహిక వ్రతాలను భక్తిప్రపత్తులతో ఆచరించారు. సుమారు 300 వరకు జరుగుతాయన్న వ్రతాలు ఆ పైబడి వ్రతాలు ఆచరించేందుకు భక్తులు ఎగబడటంతో దేవాదాయ శాఖ అధికారులు ఒక దశలో అదుపు చేయలేకపోయారు. ఎట్టకేలకు ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ పెద్దిరెడ్డి సాయిపుల్లయ్యనాయుడు పర్యవేక్షణలో ట్రస్ట్‌బోర్డు సభ్యులంతా కలసి భక్తులకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేయడంతో మహిళలందరూ ప్రశాంతంగా వ్రతాలను చేసుకునే వీలు ఏర్పడింది. ఈ వ్రతాల్లో పాల్గొన్న మహిళా భక్తులందరికీ 'రూపు-రవిక'తో పాటు ఉచిత పూజా సామాగ్రి కిట్లను పంపిణీ చేయగా అప్పనపల్లి సోమయాజులు, కాల్దారి సతీష్ వార్ల బ్రహ్మత్వంలో మహిళలంతా వ్రతాలను ఆచరించారు.

ఈ వ్రతమహోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద వితరణతోపాటు వెండి రూపును బహూకరించారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి సత్యనారాయణరెడ్డి, యర్రంశెట్టి మూర్తి మిత్రబృందంతోపాటు ధర్మకర్తలు దేశినీడి శ్రీను, అరిగెల పుల్లయ్యనాయుడు, బయ్యవరపు సత్యకృష్ణవర్మ, కట్టమూరి బుచ్చిరాజు, గిత్తా రాంబాబు, గంటి నాగలక్ష్మి, ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి.వి.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన విద్యార్థులందరూ ఓటర్లుగా నమోదు

## ఆర్డీవో విశ్వేశ్వరరావు

నర్సీపట్నం :వివిధ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులలో అర్హత గల వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని రెవిన్యూ డివిజనల్ అధికారి వి.విశ్వేశ్వరరావు కళాశాల ప్రిన్సిపాల్‌లను కోరారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఓటర్ల నమోదుపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 1, 2019 తేదీ నాటికి 18 సంవత్సరములు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు కావాలన్నారు. విద్యార్థులలో సరైన అవగాహన లేకపోవడం మూలంగా 20 సం.ల లోపు యువత ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడం లేదని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి కళాశాలలో ఓటర్ల నమోదుపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి కళాశాలలోనూ ఒక నోడల్ అధికారిని నియమించాలని, ఫారం-6 ద్వారా అర్హత గల విద్యార్థుల పూర్తి వివరాలు, ఫోటో అతికించి దరఖాస్తును పంపించాలన్నారు. లేదా ఎ౩ఎ౩.అజ౦౦.అఅ. ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు వి.వి.రమణ, అంబేద్కర్, శ్రీనివాస రావు, ఎన్నికల డీటీ తులసిలక్ష్మి, ప్రభుత్వ పాలిటెక్నిక్, వివేకానంద, రిషి, శ్రీ సాయి, శ్రీవిద్య, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలు, మదర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## యువతను ఆర్థికంగా ఆదుకోండి: లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాజ్జీ

విజయనగరం: రాష్ట్రంలో స్వయం కృసితో ఎదుగుతున్న యువతకు ఆర్థిక సహాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించాల్సిన అవసరముందని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీవెట్టి బాజ్జీ అన్నారు. శుక్రవారం ఒక డిటిపి. జెరాక్స్ మిసన్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ నైపుణ్యం ఉన్న యువతకు తగినంత ప్రోత్సాహాన్ని బాంకులు కల్పించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముద్రాలోన్లు ప్రవేశపెట్టినవి ఎక్కడ...ఎమైయన్నాయని ప్రశ్నించారు. దానివల్ల మహిళల స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక సంరక్షణ, కుటీర పరిశ్రమలు దెబ్బతిన్నాయని విచారం వ్యక్తం చేశారు.

## 32వ వార్డులో వైఎస్సార్‌సిపీ ఉత్తర నియోజకవర్గంలో సమన్వయకర్త కె.కె.రాజు పర్యటన



విశాఖపట్నం : శుక్రవారం 32వ వార్డు రామచంద్రనగర్ , మాధేటి గార్డెన్ , శ్రామికనగర్ ఏరియాల్లో వైఎస్సార్‌సిపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏరియాలో సమస్యలను ముఖ్యంగా శ్రామిక నగర్ లో వీధిలైట్ లు , మరుగుదొడ్లు సమస్య వల్ల 66 కుటుంబాలు 300 మంది ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వీటి కోసం సంబంధించిన అధికారులతో మాట్లాడి మెరుగుపరిచేందు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే త్వరలో మన నగరంలో జరగనున్న ప్రజాసంకల్ప యాత్ర విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ వచ్చి పాలు పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు వైఎస్సార్‌సిపీ అధ్యక్షుడు కెవి బాబా గారు, యూత్ ప్రెసి డెంట్ సతీష్ , మైనరిటి సెల్ అధ్యక్షులు నిజామ్ గారితో పాటు సుగుణ, గోపి, ప్రసాద్, శ్రీనివాస్, వర, రాజీ, పద్మ, పార్వతి, సింహాచలం, గణేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల మదిలో చిరస్థాయిగా నిలిచిన నారాయణ మాస్టారు

రావులపాలెం: సుదీర్ఘ కాలం పనిచేసి ఎంతో మంది విద్యార్థుల మనస్సులో స్థిరస్థాయిగా నిలిచిన ఘనత మన నారాయణ మాస్టారుకే దక్కుతుందని ఎమ్ఈఓ వర ప్రసాద్ అన్నారు. ఆత్రేయపురం మండలం, ర్యాలి నెం. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసి శుక్రవారం పదవీ విరమణ చేసిన నారాయణ మాస్టారుకు ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎమ్ఈఓ మాట్లాడుతూ మాస్టారు విద్యార్థుల మదిలో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి అని, నారాయణ మాస్టారు తన ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని కీర్తి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సుబ్బలక్ష్మి, ఎమ్‌పిటిసి అన్నపూర్ణ, జ్యోతిబసు, పేర్చెర్ల అన్నపూర్ణ, సత్యనారాయణ, చింతా శ్యామ్ కుమార్, సుబ్రహ్మణ్యం, వాసుకి, ఫణి, ప్రసాద్, శ్రీరాములు, దొరబాబు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ వరలక్ష్మిపూజలు

రావులపాలెం : పవిత్ర శ్రావణ మాసంలో అమ్మవార్ని కుంకుమతో పూజిస్తే సకలైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆలయ అర్చకులు శివకోటి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల పరిధి ఈతకోటలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఆలయ అర్చకులు శివకోటి చంద్రశేఖర్ మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి వరలక్ష్మి అవతారంలో దర్శనమివ్వగా అధిక సంఖ్యలో మహిళలు, కొత్త పెళ్ళి కూతుర్లు సామూహిక కుంకుమ పూజలు సాంప్రదాయబద్ధంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవార్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు భోజన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యర్రంశెట్టి సతీష్, గంధ్రోతు సత్యనారాయణ, వెలుగట్ల రామకృష్ణ, నాగిరెడ్డి దుర్గారావు, గంధ్రోతు దుర్గా సురేష్, శ్రీను, మిరియాల శ్రీను, మానే అన్నవరం, మానే ప్రసాద్, వి. బాబి, వి.కేశరరాజు, ఎన్. రాధ, ఎన్. నారాయణ తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు!

( 1వ పేజీ తరువాయి)

కేజ్రీవాల్ ట్విటర్‌లో వెల్లడించారు. తమ ప్రభుత్వ పరిపాలనలో తీసుకొస్తున్న విప్లవాత్మకమైన మార్పు ఈ డోర్ స్టెప్ డెలివరీ సర్వీసెస్ అని ఆయన పేర్కొన్నారు.

ఈ నూతన విధానంతో అవినీతి తగ్గుముఖం పట్టడంతోపాటు, ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ఇప్పటి వరకూ ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి సేవలను ప్రారంభించిన దాఖలాలు లేవని అన్నారు. సెప్టెంబరు 10 నుంచి గడపగడపకూ ప్రభుత్వ సేవలను అందుబాటులోకి అందుబాటులోకి తెస్తామని ఆయన ప్రకటించారు. ఇందుకోసం రూ.50 నామమాత్రపు రుసుం వసూలు చేస్తామని చెప్పారు. ఈ విధానం ద్వారా వివాహ ధ్రువీకరణ పత్రాలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు, కొత్త కుళాయి కనెక్షన్లు, డ్రైవింగ్ లైసెన్సుల మంజూరు వంటి సేవలు కూడా ఇంటి వద్దకే రానున్నట్లు ఆయన వివరించారు. ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకూ ఈ సేవలు ప్రజలకు అందించనున్నారని సమాచారం.

# రైతులు శాస్త్రవేత్తల చర్చాగోష్టి

భీమునిపట్నం: మండల పరిషత కార్యాలయం లో ఆత్మవారి సౌజన్యం తో ఎ.ఎం.సి. స్థాయి రైతులు శాస్త్రవేత్తల చర్చాగోష్టి జరిగింది దీనికి ఆత్మపదక సంచాలకులు డి.పి.డి త్రినాధస్వామి మాట్లాడుతూ ఆత్మ ద్వారా ఈ సంవత్సరం భీమిలి డివిజన్ లో ప్రవేశపెట్టిన ఆత్మ డేమోలు ,ట్రైనింగ్ గురించి వివరించారు. పద్మనాభం మండలం అనంతవరం లో వంద ఎకరాల వరి లో ఎరువులు పురుగులు మందు వాడకం లేకుండా నిర్వహిస్తున్న పరోల్ విలేజ్ కార్యాక్రమం గురించి తెలిపారు.విత్తన శుద్ధిని సూడో మోనోస్ అనే జీవ శిలింద్రిని మందు తో అగ్గి తెగులు పాము పొడుగు తెగుళ్ళ ను చాలా వరకూ నివారించవచ్చు అని అన్నారు. భీమిలి వ్యవసాయ సంచాలకులు సి.హెచ్. సుబ్రహమణ్యం మాట్లాడుతూ మారుతున్న వాతావరణం పరిస్థితులకు అనుగుణం గా వరిలో మధ్య కాలిక,స్వల్ప కాలిక రకాలను మన ప్రాంతంలో వేసుకుంటే మంచి దని తెలిపారు. ఎం.టి.యు, 1156,1187, 1153,1121,లాంటి మధ్య కాలిక,స్వల్ప కాలిక రకాలను ప్రయోగాత్మకంగా మూడు మండ లాల లోవేసినట్టు చెప్పారు.ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తతేజేశ్వరరావు, ఉద్యాన శాఖ అదికారినీ బి.శ్యామల,భీమిలి వ్యవసాయ అధికారిని సి.హెచ్.సంధ్యారత్న ప్రభ,పద్మనాభం వ్యవసాయ అధికారిని ఎల్.ఎర్ని కాంతం,బి.టి.ఎం.ఆత్మ వి.కె.జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆదిభట్ల జయంతి ఉత్సవాలు

విజయనగరం: హరికధా పితామహుడు అజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసు154వ జయంతి మహోత్సవాలు శుక్రవారం ఆరాధోన్సవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కమ్యూటీ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఉదయం ఆదిభట్ల చిత్రపటాలతో కోట జంక్షన్ నుంచి వెల్‌నెక్ గ్రందాలయం వరకు ఊరేగింపు జరిగింది. ఇందులో అనేక మంది సామితీవేత్తలు, కవులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రంథాలయంలో ఉన్న ఆదిభట్ల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. వేదికపై దాసుగారి చిత్రపటానికి పూజలు చేశారు. సంఘుఅద్యక్షులు పి.వి.నరిసింహరాజు, ప్రధాన కార్యదర్శి డా.ఏ.గోపాలరావు, బి.హెచ్.సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా సి.షణ్ముకి సీతాకళ్యానం హరికధ, ఎం.సాయిశ్రీజ పార్వతీ పరిణయం, బి.నీలిమ పార్వతీ బాల్యం, కాళ నిర్మలచే భక్త మార్కండేయ, బి.పద్యనాభ శర్మ చే పాదుకాపట్టాభిషేకంహరికధా గానాలతో సభను అలరించారు.

## 2 సినీ సంగీత విభావరి

విజయనగరం: సెప్టెంబర్ 2వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు " ఆకాశంలో ఆశల హరివిల్లు " అనే పేరుతో సినీ సంగీత విభావరిని లార్వెన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసామని ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# బాబు పాలనలో మైనారిటీలకు రక్షణ కరవు

భావాలను ప్లకార్డులు ప్రదర్శించిన యువకులను అరెస్టు చేసి, అక్రమ కేసులు బనాయించడం, రిమాండ్‌కు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. నిరంకుశ పాలన జరుపుతూ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్య బట్టారు. టీడీపీ ప్రభుత్వానికి మైనారిటీలపై ఉన్న పక్షపాత విధానానికి ఈ సంఘటన కేవలం ఒక ఉదాహర మాత్రమేనన్నారు.

నారా హమారా...టిడిపి హమారా....నినాదాన్ని ముస్లింలు అనాలనే విధంగా టీడీపీ వ్యవహరిస్తోందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఎప్పుడయినా మైనారిటీ హమారా అని అన్నదా అని ప్రశ్నించారు.

మైనారిటీ ఓట్లతో గెలిచిన చంద్రబాబు నాయుడు తన మంత్రి మండలిలో ఒక్క ముస్లింకు సైతం ఎందుకు. అవకాశం ఇవ్వలేదో తెలపాలన్నారు. నాలుగు సంవత్సరాల కాలం ముస్లిం మైనారిటీలు చంద్రబాబు నాయుడుకు ఎందుకు గుర్తురాలేదని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముస్లిం మైనారిటీలపై మొసలి కన్నీరు కార్చుతున్నారన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో నిలచి గెలిచే సత్తాలేని తన కుమారుడికి ఎమ్మెల్సీని చేసి ఆఘమేఘాల మీద మంత్రి పదవిని కట్టబెట్టారన్నారు. ముస్లింలకు మాత్రం ఒక్క మంత్రి పదవి సైతం ఇవ్వకుండా అవమానించారన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో 30 శాతం కూడా ఖర్చుచేయలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరతీస్తూ నేడు ముస్లింలకు మంత్రి పదవి ఇస్తామంటూ మభ్యపెట్టే ప్రయత్నంలో భాగంగానే గుంటూరు సమావేశం ఏర్పాటు చేస్తారన్నారు.

మైనారిటీల పక్షపాతి....

మైనారిటీల పక్షపాతిగా చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు గత నాలుగు సంవత్సరాలలో ముస్లింమైనారిటీలకు ఏమి చేసారో చెప్పాలన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛకు సైతం భంగం కలిగించే విధంగా పాలకులు ప్రవర్తిస్తున్నారన్నారు. అక్రమంగా అరెస్టులు చేయడం, భయభ్రాంతులకు గురిచేసే విధంగా ప్రభుత్వం పనిచేయడం తగదన్నారు. ఇటువంటి చర్యలకు త్వరలో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ సొమ్ములు పట్టుకువెళ్లి హైదరాబాదులో హజ్ హౌస్ నిర్మించారన్నారు. విభజన తరువాత అక్కడ నుంచి మనకు రావలసిన నిధులను తీసుకురావడంలో అడుగు కూడా ముందుకు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్ పై న్యాయ పరమైన అనుమతులు తీసుకురావడానికి ఎందుకు కృషిచేయలేదో చెప్పాలన్నారు. మైనారిటీల సంక్షేమాన్ని కాంక్షిచే వారయితే వారి సంక్షేమానికి ఉపయుక్తమైన చర్యలు ఇప్పటి వరకు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. వై.ఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ముగ్గురు ముస్లిం మైనారిటీలకు మంత్రి పదవులు ఇవ్వడమే కాకుండా కీలకమైన విద్యుత్ శాఖను సైతం. ముస్లింలకు కేటాయించి తన ప్రేమను చాటారన్నారు. మంత్రి పదవిని నిర్వహించడానికి రాష్ట్రంలో ఒక్క ముస్లిం మైనారిటీ కూడా చంద్రబాబుకు కనిపించలేదా అని అన్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముస్లిం మైనారిటీల ఓట్లు దండుకోవడానికి మాత్రమే చంద్రబాబు కపట నాటకాలు ఆడుతూ, ముస్లింలపై సవతి తల్లి ప్రేమను ఒలకపోస్తున్నారన్నారు. తమకు ఏమి చేస్తారని చందబాబు తమ వాడు అవుతాడన్నారు. నారా చంద్రబాబు నాయుడును రాష్ట్రంనుంచి వెళ్లగొడితేనే ముస్లిం మైనారిటీలకు రక్షణ లభిస్తుందనే నినాదంతో తాము ముందుకు వెళతామన్నారు. ముస్లిం మైనారిటీలు తన వారంటూనే వారిని జైల్లలో పెడుతున్న చంద్రబాబు సిద్ధాంతాన్ని ఏమనాలో తమకు తెలియడం లేదన్నారు. చందబ్రాబు చేష్టలను రాష్ట్రంలోని ప్రతీ మైనారిటీ ముస్లిం గమనిస్తున్నారన్నారు. ఆయన మాటలు విని మోసపోయే వారు ఎవ్వరూ లేరనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు.

అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపాలనే దుష్ట నీతిని మానుకోవాలన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా నేడు చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తనకు అనుకూలంగా నూతన రాజ్యాంగాన్ని సైతం చంద్రబాబు నాయుడు రాస్తారేమో అనే సందేహం తమకు కలుగుతోందన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను హరించే విధంగా ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజల ఆగ్రహాన్ని అణచివేయాలని శతవిధానా ప్రయత్నిస్తున్నారని, ఇది ఎంతమాత్రం సాధ్యం కాదన్నారు. ప్రజలు వజ్రాయుధం వంటి ఓటుతో టీడీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

బడ్జెట్లో వందల కోట్లు చూపుతూ వాటిలో 30 శాతం కూడా విడుదల చేయడం లేదన్నారు. కొత్త పథకం ఒక్కటి కూడా ప్రకటించకపోగా దుల్హాన్ వంటి పాత పథకాన్ని మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అందించకుండా మెప్మాకు అప్పగించి అవీ సక్రమంగా అందకుగా చేస్తారన్నారు. కేవలం ఎన్నికల లబ్ధికోసంమే మంత్రి పదవి, ఇమామ్లకు రూ 5వేలు, మౌజర్లకురూ 3 వేలు ఇస్తామంటూ వరాలు కురిపిస్తున్నారన్నారు. కర్నూలు ఉప ఎన్నికల్లో గెలవడానికి అక్కడ అధికంగా ఉన్న ముస్లిం ఓట్లను తమవైపు తిప్పుకోవడానికి ఎన్. ఎం.డీ ఫరూక్తు శాసన మండలి చైర్మన్‌ను చేసారన్నారు. 2014 ఎన్నికల్లో ముస్లింలు గెలిచే అవకాశం ఉన్న గుంటూరును ముస్లింకాని వ్యక్తికి కేటాయించి, విజయవాడ, కడప సీట్లను బిజెపికి కేటాయించి, పీలేరులో కేవలం ఒక సీటు ముస్లింలకు కేటాయించారని గుర్తుచేశారు. విశాఖలో సైతం ముస్లింకు ఒక సీటు ఇవ్వడానికి ఇష్టపడక, బిజెపికి సీటు కేటాయించి తన కుటిల ప్రేమను చంద్రబాబు నాయుడు చాటారన్నారు.

ఈ కార్యక్రమలో నగర మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఎం.డి షరీఫ్ , నగర ప్రచార విభాగం అధ్యక్షుడు బర్కత్ అలీ , రాష్ట్ర ప్రచార కమిటి కార్యదర్శి షేక్ ఆజం అలీ , రాష్ట్ర మహిళా కమిటి ప్రధాన కార్యదర్శి సబీరా బేగం , షబం అఫ్రోజ్, విశాఖ పార్లమెంట్ జిల్లా కార్యదర్శి షేక్ బాజ్జి , నగర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మదినా వాలి భాషా , నగర మైనార్టీ కార్యదర్శి ఎం.డి మక్బూల్ , పార్టీ వార్డు అధ్యక్షుడు కె.వి. బాబా, షౌక్ త్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు కేరళ సీఎం వరాలు

మని ఆయన వెల్లడించారు. కాగా ముఖ్యమంత్రి విపత్తు సహాయ నిధి (సీఎండీఆర్‌ఎఫ్)కు దాతల నుంచి అందిన విరాళాలు రూ.1,026 కోట్లకు చేరాయి. విదేశాల్లోని కేరళ ప్రజల నుంచి కూడా విరాళాలు సేకరించాలని సీఎం విజయన్ నిర్ణయించారు. యూఏఈ, ఒమన్, బెహ్రెయిన్, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, సింగపూర్, మలేసియా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, యూకే, జర్మనీలతో పాటు అమెరికా, కెనడా దేశాల్లో విరాళాలు సేకరించేందుకు పలువురు అధికారులను నియమించనున్నట్లు సీఎం తెలిపారు. కాగా రాష్ట్రంలోని విద్యా సంస్థల నుంచి విరాళాలు సేకరించేందుకు సెప్టెంబర్ 11న ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు.

# రాజీవ్ హత్య తరహాలో మోడీ హత్యకు కుట్ర

లాంచర్ పాంప్లెట్ లభ్యమైందని తెలిపారు. కాగా, అరెస్టైన వారిని జైల్లో పెట్టవద్దని సెప్టెంబర్ 6వ తేదీ వరకు హౌస్ అరెస్టులో ఉంచాలని సుప్రీం కోర్టు రెండు రోజుల క్రితం ఆదేశాలు ఇచ్చింది. దీంతో వరవరరావు సహా వారిని వారి ఇళ్లకు తరలించారు. ఇళ్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తిరుపతిలో వెయ్యికోట్లతో టాటా క్యాన్సర్ ఆస్పత్రి

124 ఆస్పత్రులు టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్నాయని సీఎం తెలిపారు. తిరుపతి ఆస్పత్రి రేడియేషన్ థెరపీకి హబ్‌గా మారుతుందని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. రోగుల బంధువుల కోసం వసతి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వారసత్వ క్యాన్సర్లపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ఆస్పత్రి ఏర్పాటుతో క్యాన్సర్‌ను 75 శాతం ముందే గుర్తించవచ్చునని చంద్రబాబు అన్నారు. చివరి దశలో గుర్తించడం వల్లే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్ని జిల్లాల్లో క్యాన్సర్ ఆస్పత్రులు ఏర్పాటు చేయాలని, క్యాన్సర్‌పై అవగాహన చాలా ముఖ్యమన్నారు. ముందుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను నివారించవచ్చునని చంద్రబాబు అన్నారు. తిరుపతి అనేక రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో ఉందని, తిరుపతిని మెడికల్ హబ్‌గా తయారు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఢిల్లీలో సుమారు 6 లక్షల మంది తెలుగు వారే

సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశాలలోను, ఢిల్లీలోను తెలుగు వారున్నారని వారి సమస్యలు తెలుసుకుని అవసపమైన సహాయ సహకారాలందించాల్సిన బాధ్యత మనదేనన్నారు. ఏ ఏ జిల్లాలో వారున్నారో, వారికి ప్రతి జిల్లాకు ఒక గ్రూపు తయారు చేయడం జరుగుతుందన్నారు. మూడు అంశాలను ఈ సందర్భంగా వారు జిల్లా అధికారులకు తెలియజేశారు.


ఎ) ఆ గ్రూపులో జిల్లాకు సంబంధించిన విశేషాలు, ముఖ్యమైన సమాచారము, అభివృద్ధి తదితరాలను పోస్ట్ చేయడం ద్వారా వారు ఎంతో సంతోషిస్తారన్నారు.

బి) ఎక్కడ వున్న తెలుగువారైనా వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను ఆ జిల్లాకు చెందిన గ్రూపులో పోస్ట్ చెయ్యవచ్చునన్నారు. అపుడు సమాచార శాఖ అధికారులు జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకు వెళ్లాలని, తాను కూడా జిల్లా కలెక్టరుతో చర్చించడం జరుగుతుందని తెలిపారు.

సి) ఏదైనా ఉపయుక్తమైన స్పీచ్‌ను గ్రూప్‌లో ఉంచితే అంతా ఇన్‌స్పైర్ అవుతారన్నారు.

అదే విధంగా జిల్లాల నుండి ఏ స్థాయి అధికారులైనా ఢిల్లీకి అధికారికంగా పనిమీద వచ్చినపుడు ఆంధ్రా భవన్‌కు తెలియజేస్తే రవాణా సదుపాయం, వసతి సదుపాయం కలుగజేయడం జరుగుతుందన్నారు. ఎవరూ ఇబ్బంది పడనక్కరలేదన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సమాచార శాఖ అధికారులు వారి జిల్లాకు చెందిన సోషల్ మీడియా గ్రూపులో యాక్టివ్‌గా ఉండాలని వారు కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సమాచార శాఖ నుండి వి. మణిరామ్, ఉప సంచాలకులు మరియు రామకృష్ణ, పి.ఆర్.ఓ.లు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న హై కోర్టు జడ్జి జస్టిస్ విజయలక్ష్మి దంపతులు



సింహాచలంః శ్రీ వరహా లక్ష్మి నరసింహస్వామి వారిని శుక్రవారం హై కోర్టు జడ్జి జస్టిస్ శ్రీమతి విజయలక్ష్మి దంపతులు దర్శించు కున్నారు. ముందుగా ఆలయ అధికారులు అర్చక స్వాములు మేళతాళములతో స్వాగతం పలుకగా అంత రాలయంలో ప్రత్యేక అర్చనలు జరిపి అనంతరం కప్పస్తంభం ఆలింగనం చేసుకున్నారు

బేడా మంటపంలో జడ్జి దంపతులకు అర్చక స్వాములు అశీర్వచనం పలుకగా, ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటం అందజేసి ప్రసాదం అందజేశారు.

# కూరగాయల నారు పెంపకానికి తొట్టెలు అనుకూలం

రావికమతంః కూరగాయల నారు తొట్టెల్లో పెంచడమే అనుకూలమని కొండెంపూడి కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్త ఎన్.సత్తిబాబు తెలిపారు. వంగ, మిరప, టమోటా, చేదుకాకర, ఆకాకర, బీర తదితర కూరగాయల విత్తనాలు, కొబ్బరిపోట్టు, వానపాముల ఎరువులతో నింపిన తొట్టెల్లో (ట్రేలు) వేసిన నారు ఆరోగ్యవంతంగా పెరుగుతుందని వివరించారు. సెంటీమీటరులోతులో విత్తనాలను నాటితే 90శాతం నారు వస్తుందన్నారు. 30 రోజులు వయస్సు గల టమోటా, వంగ, 45 రోజుల వయస్సు గల మిరపనారును వ్యవసాయ క్షేత్రంలో నాటితే అధిక దిగుబడులు వస్తాయన్నారు. అలాగే కాకర, ఆగాకర, బీర వంటి తీగజాతి కూరగాయలు పందిర్లపైనే సాగు చేయడం మంచిదని, దీని వల్ల అధిక దిగుబడి సాధించవచ్చునని వివరించారు. బీర, చేదుకాకర, ఆగాకర పాదులకు ఆశించే పండ్ల ఈగలు, లింగాకర్షణ బుట్టలు, తెల్లదోమ, రసం పీల్చు పురుగులు నివారణకు పసుపు, నీలిరంగు జిగురు అట్టలను పాదువద్ద అమర్చాలని సూచించారు.

# జిల్లా ఎస్పీ సమక్షంలో గంజాయి వాహనాలకు వేలం



నర్సీపట్నంః విశాఖ జిల్లా ఎస్పీ రాహుల్ శర్మ, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఐశ్వర్య రస్తోగిల సమక్షంలో శుక్రవారం నర్సీపట్నం డివిజన్‌లోని పలు పోలీస్ స్టేషన్‌లలో పట్టుబడిన గంజాయి వాహనాలను శుక్రవారం నర్సీపట్నం పోలీస్ గ్రౌండ్‌లో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటకు మంచి స్పందన వచ్చింది. వేలం పాటలో నర్సీపట్నం టౌన్, నర్సీపట్నం రూరల్, కొయ్యూరు, కొత్తకోట సర్కిల్‌కు సంబంధించిన 127 వాహనాలను వేలం వేశారు. వాహనాల వారీగా వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్ హఫిజ్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, తహసిల్దార్ వివి.రమణ, అంబేద్కర్, నాలుగు సర్కిల్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు .. మట్టిగణపతే ముద్దు

## ఎ.ఎస్. రాజా మహిళా జూనియర్ కళాశాల యాజమాన్యం



విశాఖపట్నంః త్రాగే నీటినీ, సముద్ర జలాలనూ కాపాడుకుందాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో, భారలోహాలూ, రసాయనాలతో కూడిన రంగులతో రూపొందించిన విగ్రహాలను వినియోగించడం ద్వారా కలిగే హానిని నివారిద్దామనే ఆలోచనతో డాక్టర్ ఎస్.విజయ్ కుమార్ అద్యక్షతన పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ శుక్రవారం ఎ.ఎస్. రాజా మహిళా జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మట్టితో వినాయక విగ్రహాలను తయారుచేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. నారాయణరావు మాట్లాడుతూ రానున్న వినాయక చవితిని దృష్టిలోనికి తీసుకుని మట్టితోనూ, జీవావరణానికి హాని లేని విధంగా ప్రతిమలు/విగ్రహాలు రూపొందించుకోవాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేయకుండా ఆపాలని అన్నారు.

పర్యావరణ మార్గదర్శి వైశాఖి సెక్రెటరీ జె. రాజేశ్వరి మాట్లాడుతూ 2010 జూన్‌లో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నిమజ్జనం చేసే విగ్రహాల విషయంలో పలు విధానాలను అమలు చేయాలని నిబంధనలను రూపొందించింది. వాటిని కచ్చితంగా అమలు చేయాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చాలా ప్రాంతాల్లో అత్యధికంగా విగ్రహాలు తయారు చేస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో జిప్సం, సల్ఫర్, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటివి ఉంటాయి. ఇవన్నీ మానవాళికీ, జీవవైవిధ్యానికీ తీవ్రంగా హాని కలిగిస్తాయి. ఈ విగ్రహాలను జలవనరుల్లో నిమజ్జనం చేసినపుడు భారలోహాలన్నీ ఆ జలవనరుల్లోనికీ, అందులో ఉండే చేపల శరీరాల్లోకి తద్వారా మన శరీరంలోనికి వచ్చి చేరతాయి. మన ఆరోగ్యాన్నే దెబ్బతీస్తుందని అన్నారు.

ఎ.ఎస్. రాజా మహిళా జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ పి. ఊర్మిళ మాట్లాడుతూ వినాయక వ్రతానికి వినియోగించే 21 రకాథల పత్రులకు సంబంధించిన మొక్కలూ, చెట్ల విత్తనాలను సేకరించి వాటిని అనువైన సమయంలో నాటి విరివిగా పత్రి లభించే విధంగా కృషి చేయాలి. ఇప్పటికే చాలా రకాల పత్రులు లభించడం అరుదుగా మారింది. అంతేకాక ఇవన్నీ ఔషద గుణాలున్న మొక్కలు కాబట్టి వాటిని కాపాడుకోలని అన్నారు.

గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ సర్వీస్ సొసైటీ ప్రెసిడెంట్ పి.వి. శిరీష మాట్లాడుతూ మట్టి విగ్రహాలు సైతం నిమజ్జనం చేసే సమయంలో రసాయనాలూ, భారలోహాలూ, ప్లాస్టిక్ కవర్లూ, ప్లెక్సీలూ వినియోగించకుండా, పర్యావరణ హితంగా అలంకరణలు ఉండాలి. లేకుంటే మనకు, ప్రకృతి వనరులకూ, జీవావరణానికీ పెనుముప్పు ఏర్పడుతుంది. జీవవైవిధ్యానికీ, మనకూ హాని కలిగించని ప్రతిమలను మాత్రమే వినియోగించాలని అన్నారు. 2000లో కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ విడుదల చేసిన విధంగా శబ్ధకాలుష్యం లేకుండా చూడాలి. నోయిస్ పొల్యూషన్ కంట్రోల్ రూల్స్ అమలు చేయాలని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో పర్యావరణ మార్గదర్శి వైశాఖి ప్రతినిధులు గొంపా సుష్మ, కె.మల్లిక, బి. దుర్గాదేవి, ప్రవీణ, జె.రవితేజ, షణ్ముఖ్ కుమార్, విజయ, పి. అరుణ, శ్యామల, ఎ.ఎస్. రాజా మహిళా జూనియర్ కళాశాల లెక్చురర్స్ పుష్పలత, రజని, విద్యార్థులు తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ఉద్యోగ భద్రత కల్పించకుంటే మాస్ లీవ్

కొయ్యూరుః ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాంట్రాక్టు వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న వైద్యులందరికీ ఉద్యోగ భద్రత కల్పించకుంటే సమ్మెకు దిగుతామంటూ కాంట్రాక్టు వైద్యులు స్పష్టం చేశారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్-2, డిఎంహెచ్ఒలకు వినతిపత్రాలు అందజేసినట్లు రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంట్రాక్టు వైద్యులు జీవన్ సంతోష్‌కుమార్, ప్రసన్న తెలిపారు. గడిచిన ఐదేళ్లుగా 70 మంది కాంట్రాక్టు వైద్యులుగా విధులు నిర్వహిస్తున్నామని, తమకు గౌరవ వేతనం తప్పితే మరే ఇతర అలవెన్సులు లేవన్నారు. కాంట్రాక్టు వైద్యులందరిని రెగ్యులర్ వైద్యులుగా గుర్తించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని, అందులో తమకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.

తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఆరో తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి 11 వరకు ఓపి చూడకుండా బహిష్కరిస్తామని, అప్పటికీ స్పందన లేకుంటే ఏడో తేదీ నుంచి ఓపి, టెలీక్ఫారెన్స్‌లు ఏ విధమైన సమాచారం లేకుండా విధులను బహిష్కరిస్తామన్నారు.

అప్పటికీ సమస్యలు పరిష్కరించకుంటే సెప్టెంబర్ 14 నుంచి సామూహిక సెలవు (మాస్‌లీవ్) లోకి వెళ్లాలని నిర్ణయించినట్లు వారు చెప్పారు.

తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్,డిఎంఅండ్‌హెచ్ఒలకు ఇచ్చేందుకు వెళ్లామని కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జాయింట్ కలెక్టర్ అట్టాడ సిరికి వినతిపత్రాన్ని అందజేసినట్లు చెప్పారు.

# రూ.10 కోట్లతో 43వ వార్డు కాలనీలలో పక్కా గృహాలు నిర్మాణం

- కమిషనర్ హరినారాయణన్

**- 43వ వార్డు రాజీవ్, ముత్యమాంబ కాలనీలకు పక్కా గృహాలు**
**- షియర్‌వాల్ టెక్నాలజీ, ఆధునిక సదుపాయలతో గృహ నిర్మాణం**
**- 2022 నాటికి పేదలందరికి పక్కా గృహాలు**
**- అందరికి ఇల్లు కేంద్ర రాష్ట్రప్రభుత్వాల లక్ష్యం**
**- ఉన్న చోటే గృహాలు నిర్మాణం**

విశాఖపట్నం : నాలుగవ జోన్, పశ్చిమ నియోజకవర్గం 43వ వార్డుకు చెందిన రాజీవ్‌నగర్, ముత్యమాంబ కాలనీలలో రూ.10 కోట్లతో గృహాల నిర్మాణం చేపట్టనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గ యంఎల్ఏ మరియు ప్రభుత్వ విప్ పి.వి.జి.ఆర్ నాయుడు (గణబాబు) తో కలసి శుక్రవారం శంకుస్దాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షియర్ వాల్ టెక్నాలజీతో ఆధునిక సదుపాయాలతో గృహాలు నిర్మంచనున్నట్లు వివరించారు. పేదలందరికి పక్కా గృహాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పి.యం.ఏ.వై-ఎన్.టి.ఆర్ నగర్‌లు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలు ఉన్న చోటే జి + 3 గృహాలు నిర్మించడం లక్ష్యంగా వెల్లడించారు.జివియంసి పరిధిలో 57వేల గృహాలు మంజూరుకాగా 20వేల గృహాలలో పనుల ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. అవసరమైతే మరో లక్ష గృహాల మంజూరుకు అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. త్వరలో మరో 50వేల గృహాలకు డి.పి.ఆర్ రూపొందిస్తున్నట్లు వివరించారు. స్దలం ఉన్న లబ్దిదారులు గృహాలు నిర్మించుకొంటే రూ.2.50 లక్షలు సబ్సిడి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. 18000 మంది స్వంతంగా నిర్మించుకోడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ పి.వి.జి.ఆర్ నాయుడు మాట్లాడుతూ 14,900 మందికి తన నియోజకవర్గంలో పింఛన్లు, 13 వేలమందికి ఇళ్ళు పట్టాలు పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమానికి పి.డి. యుసిడి డి.శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు. శరగడం చంద్రశేఖర్, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే గ్రామదర్శి లక్ష్యం



నాతవరంః సమస్యల పరిష్కారమే గ్రామదర్శి లక్ష్యమని ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ అన్నారు. శుక్రవారం చమ్మచింత గ్రామంలో గ్రామదర్శి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు.

సంక్షేమ పథకాలు ఎవరికైనా అందకపోతే వెంటనే అధికారులకు తెలియ జేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి డిఒ ఎల్.యాదగిరీశ్వరరావు, ఆసుపత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, ఎంఇఒ టి.అమృతకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి హాకీ టోర్నీ రన్నర్‌గా యలమంచిలి

యలమంచిలి రూరల్ః విశాఖలోని సాలిగ్రామపురం క్రీడామైదానంలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి హాకీ టోర్నీలో యలమంచిలి జట్టు ద్వితీయ స్థానాన్ని పొందినట్లు వైఏహెచ్ఎ ప్రతినిధి గోపినాథ్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నిలో విశాఖ జట్టుతో పాటు యలమంచిలి జట్టు, ఫైనల్ మ్యాచ్‌లో తలపడగా విశాఖ విన్నర్‌గా, యలమంచిలి రన్నర్‌గా నిలిచాయని చెప్పారు. ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న క్రీడాకారులను వైఏహెచ్ఎ ప్రతినిధులతో పాటు సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

## జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ జి.వి.వి.ఎస్ మూర్తి



కంచరపాలెం: ప్రజల వద్ద కే ప్రభుత్వ సేవలు అందించిడమే లక్షంగా రాష్ట ప్రభుత్వం గ్రామదర్శిని (వార్డు దర్శిని ) కార్యక్రమం చేపట్టడం జరిగిందని అడిషనల్ కమిషనర్ జి.వి.వి.ఎస్ మూర్తి పెర్కొన్నారు .ఈమేరకు జివిఎంసి 40 వ వార్డు పరిధి జ్యోతి నగర్ వార్డు కార్యలయంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన గ్రామదర్శిని (వర్డ్ దర్శిని) కార్యక్రమంలో పాల్గున్న అయన ఈసందర్బంగా మాట్లడుతూ ప్రభుత్వ పథకాల గురించి స్థానిక ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అధికారులు నేరుగా తెలుసుకునేందుకే ఆగస్ట్ 2వ తేది నుండి డిసంబర్ 14వ తేది వరకు ప్రభుత్వం గ్రామదర్శిని కార్యక్రమం చేపట్టిందని కార్యక్రమంలో బాగంగా జిల్లా లో మొత్తం 72 వార్డులలో ప్రతి గురు , శుక్ర వారాల్లో సంబందిత అదికారులు ఆయా వార్డులలో పర్యటించి స్థానిక సమస్యలపై దృష్టి సారించాల్సి ఉందన్నారు . జీవీఎంసీ జోన్ -4 పరిధిలో ఇప్పటికే 10 వార్డుల్లో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు . అదేవిదంగా నగరంలో డెంగ్యు వ్యాది ఎక్కువ శాతం వ్యాప్తి చెందుతూ ఉండటంతో వ్యాధిని నివారించి డెంగ్యు పట్ల ప్రజలకు పూర్తి స్థాయిలో అవగహన కల్పించేందుకు 300 మంది సిబ్బందిని నియమించి వార్డుల వారీగా డెంగ్యు నివారణపై చర్యలు చేపట్టడం జరిగిందన్నారు .

అంతకు ముందు వార్డులో పర్యాటించిన జీవీఎంసీ జోన్ - 4 కమిషనర్ ఎస్ .రమణ మూర్తి రాష్ట ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని గ్రామదర్శిని అదికారులు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాగంగా మహిళలు అధికారా లకు పలు పథకాలు పై రేషన్ కార్డు పేరుమార్పు లు అలాగే పెన్షన్స్ ఏ విధంగా నమోదు చేసుకోవాలన్న దానిపై తర్పీదునిచ్చారు .

అదేవిదంగా 40 వ వార్డుకు సంబందించి గ్రామదర్శిని మోడల్ అధికారిగా వార్డు బిల్ కలెక్టర్ మోహనరావు ని నియమించటం జరిగిందని ఈసందర్బంగా ఆయన తెలియజేశారు .వార్డు పరంగా ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలి సూచించారు . పర్యటనలో బాగంగా మహరాణి వీధి లో అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించారు .

కేంద్రంలో ఆయా లేకపోవడాన్ని గుర్తించిన అయన తక్షణం కేంద్రంలో ఆయా ను నియమిచ్చే విదంగా సంబందిత అదికారులకు సూచిస్తామని అన్నారు.

కార్యక్రమంలో రెవెన్యూ డిప్యూటి కమిషనర్ సోమన్నారాయణ, సివిల్ సప్లయ్ ఆర్ .ఐ బారతి , జీవీఎంసీ ఈ .ఈ నర్సింహరావు , వర్క్స్ ఎ.ఈ గుప్తా, బిజేపి వార్డు అద్యక్షుడు కాళ్ళ ఆదిబాబు , టీడీపి వార్డు కార్యదర్శి సదరం జ్ఞానేష్ వివిధ అదికారులు డ్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ నిపుణులకు విస్తృత అవకాశాలు

జి.ఐ.టి.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్



విశాఖపట్నం : ఇంటర్నెట్ ఆధారంగా ఆర్ధిక కార్యకలాపాలు, సమాచార వినిమయం, ఇతరత్రా లావాదేవీలు పెరుగుతున్న నేపద్యంలో సమాచార భద్రతకు ప్రాధాన్యత పెరుగుతోందని ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ నిపుణత గల వారికి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగానికి అనుబంధంగా గల కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సి.ఎస్.ఐ) ఆధ్వర్యంలో శుక్రవారం తేది: 31-08-2018న జరిగిన 'సైబర్ సెక్యూరిటీ' వర్క్ షాప్‌ను ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. గీతంలో సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ను నెలకొల్పి విద్యార్ధులకు వివిధ సమాచార భద్రత అంశాలపై శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు.

గౌరవ అతిధిగా హజరైన 'ఇన్ఫొసెక్' సంస్థ వ్యవస్థాపకుడు వినోద్ టి.సెంథిల్ మాట్లాడుతూ ఫేస్‌బుక్, లింక్‌డెన్, ట్విట్టర్ తదితర మాద్యమాలు హ్యాకింగ్‌కు ఎలా గురైనది తెలిపారు. ప్రస్తుత రోజులలో హ్యాకింగ్‌తో పాటు సైబర్ సెక్యూరిటీ పరంగా ఎదురవుతున్న సవాళ్ళను ఆయన వివరించారు.

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ నిపుణులకు అధికవేతనంతో ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. ఇంటర్నెట్ వినియోగించే వారు సరిఆయిన అవగాహనతో వ్యవహరించకపోతే విలువైన సమాచారం, ఆర్ధిక పరమైన లావాదేవీలలో హ్యాకర్ల నుంచి ముప్పు ఎదుర్కోవలసి ఉంటుందన్నారు.

కార్యక్రమానికి కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియ్యా (సిఎస్ఐ) ఫ్యాకల్టీ సలహదారు ప్రొఫెసర్ ఆర్.శిరీష, విద్యార్ధి విభాగం ప్రతినిధులు హజరయ్యారు.

# విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలి

- అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి



విశాఖపట్నం : జివియంసిలో అనేక సంవ త్సరాలు విధులు నిర్వర్తిస్తూ రిటైర్ అవుతున్న వారి విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ఆకాంక్షించారు. కాన్ఫరెన్స్ హాలులో రిటైరవు తున్న 6 మందిని శు క్రవారం ఆయన అబిన ందించి సన్మానించారు. అందరి విశ్రాంత జీవితం ఆరోగ్యంగా ఆనందంగా గడవాలని భగ వంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదిం చాలని పేర్కొన్నారు. విధుల్లో చేరిననాడు పదవీ విరమణ తప్పదని తెలిపారు. జివియంసికి చేసిన సేవలు అభినందనీయంగా వెల్లడించారు. రిటైర్ అయిన ఉద్యోగులకు శాలువ, మెమొంటో అందజేశారు.

ఈ సందర్భంగా వారికి జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

## విఫల ప్రయోగం

పెద్ద నోట్ల రద్దు తరువాత 99.3 శాతం ఐదు వందల, వెయ్యి రూపాయల నోట్లు కేంద్రీయ బ్యాంకుకు తిరిగి చేరుకున్నాయని రిజర్వు బ్యాంక్ బుధవారం వెలువరించిన వార్షిక నివేదిక (2017-18) ద్వారా వెల్లడైంది. దీంతో మోదీ ప్రభుత్వం పెద్ద నోట్లను ఎందుకు రద్దు చేసిందీ, చేసి సాధించిందేమిటి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పెద్దనోట్ల రద్దు వల్ల నల్లధనం, నకిలీ నోట్ల నిర్మూలన జరుగుతుందని విధానకర్తలు చెప్పుకొన్నారు. ఉగ్రవాదం వంటి జాడ్యాలకు విరుగుడని కూడా ప్రచారమైంది. కానీ ఇవేమీ జరుగలేదు. చెలామణిలో ఉన్న కరెన్సీలో నకిలీ నోట్లుగా గుర్తించినవి 0.0005 శాతం మాత్రమే! ఆ మాత్రం కొత్త నోట్లు కూడా నకిలీవి చెలామణిలోకి వస్తూనే ఉన్నాయి. నల్లధనాన్ని గుర్తించి వెలికితీసింది కూడా ఏమీ లేదు. ఇక పెద్ద నోట్ల రద్దు వల్ల జరిగిన నష్టం మాత్రం అపారమైనది, అంచనాకు అందనిది. ప్రపంచవ్యాప్తంగా ఎన్ని ఆర్థిక సంక్షోభాలు వచ్చినా తట్టుకొని నిలిచిన గొప్పతనం భారత ఆర్థిక వ్యవస్థది. ప్రపంచంలోనే ఒక సుస్థిర ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందింది. ప్రపంచీకరణ నేపథ్యంలో అతివేగంగా వ ృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో మనది ఒకటి. అటువంటిది రాత్రికి రాత్రే దేశ కరెన్సీలో 85 శాతం విలువైన నోట్లను రద్దు చేయడం వల్ల ఎంత పెద్ద సంక్షోభం తలెత్తుతుందనేది చిన్న పిల్లలకు కూడా అర్థమవుతుంది. ఈ హటాత్ నిర్ణయం వల్ల చిన్నతరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయి. వ్యవసాయదారులు అనేక కష్టాలు అనుభవించారు. గ్రామీణ ప్రజలు, బడుగు మధ్యతరగతి ప్రజలకూ అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. దేశ ఆర్థిక వ్యవస్థనే అతలాకుతలమైంది. ఆర్థిక రంగం కోలుకోవడానికి చాలాకాలం పడుతుందని అంటున్నారు. మరి ఈ నిర్ణయం తీసుకు న్నదెవరు? ఈ అనర్థాలకు ఎవరు బాధ్యత వహించాలె? ప్రధాని మోదీ 2016 నవంబర్ ఎనిమిదవ తేదీన హటాత్తుగా ప్రకటించిన పెద్దనోట్ల రద్దు నిర్ణయంపై ఆర్థిక ద ృష్టితోనే కాదు, నైతిక కోణంలోనూ కూలంకష చర్చ జరుగవలసి ఉన్నది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత క్రమేణా ప్రజాస్వామ్య వ్యవస్థ దేశంలో స్థిరపడ్డది. నాయకుల స్వభావం ఎటువంటిదైనా ప్రజాస్వామిక చట్రంలో ఇమిడి ఉండక తప్పదు. కానీ ప్రధాని మోదీ ఈ కీలక నిర్ణయం తీసుకునే ముందు దాని మంచిచెడులు, సాధ్యాసాధ్యాలపై దేశవ్యాప్తంగా చర్చ నిర్వహించాల్సింది. కానీ అదేమి జరుగలేదు. పార్లమెంట్‌లోనే చర్చకు నోచుకోలేదు. మంత్రిమండలి సమిష్టి నిర్ణయంగా కూడా కనిపించడం లేదు. పార్లమెంట్‌ను విస్మరించే సంప్రదాయం నెలకొనడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదు. మోదీ ప్రభుత్వం హటాత్తుగా తీసుకున్న నిర్ణయం పర్యవసానా లు అనేక రీతుల్లో ఉన్నాయి. బ్యాంకుల నుంచి మన నగదు మనం తీసుకోవడానికి ఇన్ని కష్టా లు పడటమేమిటనే ప్రశ్న ప్రజలు వేశారు. బ్యాంకింగ్ వ్యవస్థపైనే ప్రజలకు అనుమానాలు మొదలయ్యాయి. ప్రభుత్వం ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో అనే భయంతో బ్యాంకుల నుంచి నగదు వాపస్ తీసుకోవడం మొదలైంది. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడం లేదని, అసలు కారణాలు దాచిపెట్టి వేరే కారణాలు చెబుతున్నదనే అనుమానాలు కలిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించింది. వ్యవస్థలను ప్రజలు నమ్మలేని పరిస్థితి ఏర్పడటం ప్రమాదకరం. భారీ ఎత్తున పాత కరెన్సీని రద్దుచేసే ముందు కొత్త నోట్లను ముద్రించి సిద్ధంగా పెట్టుకోవాలె. యూరప్ దేశాల్లో ఈ జాగ్రత్తలు తీసుకున్నారు. కానీ ప్రభుత్వం హఠాత్తుగా రద్దు చేసిందే తప్ప ప్రత్యామ్నాయ కరెన్సీని ముద్రించలేదు. కరెన్సీ లేకపోతే ప్రజలు తప్పనిసరై డిజిటల్ లావాదేవీల కు మళ్ళుతారని భావించింది. కానీ అది సాధ్యపడక ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుం డటంతో కొత్త నోట్లను ముద్రించి ప్రవేశపెట్టింది. దేశంలో కరెన్సీ చెలామణి పెద్దనోట్ల రద్దుకు ముందు ఎంత ఉన్న దో మళ్ళా ఆ స్థాయికి చేరుకున్నది. కానీ ఆలోపలే చాలా నష్టం జరిగిపోయింది. డిజిటల్ లావాదేవీలను పెంచాలనే గోప్యమైన లక్ష్యంతో ప్రభుత్వం పెద్దనోట్లను రద్దు చేసిందే తప్ప పైకి చెప్పినవి అసలు కారణాలు కాదు. కానీ తర్వాతి కాలంలో అసలు కారణాన్ని వెల్లడించక తప్పలేదు. డిజిట ల్ లావాదేవీలు అమలైతే మధ్యతరగతి నుంచి పన్ను వసూలు పెరుగుతుందనే అభిప్రాయం కూడా ఉన్నది. భవిష్యత్తులో ఆదాయం ప్రాతిపదికగా కాకుండా, లావాదేవీలపై పన్ను వేస్తారనే అభిప్రాయం కూడా ఉన్నది. ఏదేమైనా ఎక్కువ మందిని పన్ను పరిధిలోకి తీసుకురావాలనే సూచనలను ప్రధాని మోదీ గతంలో సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలు విద్యావంతులు కావడం, సాంకేతిక మార్పులు వేగంగా చోటుచేసుకోవడం వల్ల డిజిటల్ లావాదేవీలు పెరుగుతూనే ఉన్నాయి.

## రాజధానిలో మూడవ రోజుకు చేరిన జనసేన ఉద్యమం



అనకాపల్లి : వివి రమణ చెక్కర కర్మాగారాన్ని తెరిపించాలని డిమాండ్ చేస్తూ జనసేన కార్యకర్తలు విజయవాడ ధర్నా చౌక్ వద్ద మూడవ రోజు ధర్నాకు దిగారు. మూడు సంవత్సరాలుగా మూతపడి ఉన్న చెక్కర కర్మాగారాన్ని తక్షణం తెరిపించి కార్మికుల జీత బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి జనసేన నాయకుడు కొణతాల సీతారాం కార్యకర్తలతో ధర్నాకు దిగారు. గత జూన్ మూడో తేదీన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా అనకాపల్లి వచ్చినప్పుడు షుగర్ ఫ్యాక్టరీ సమస్యలపై స్పందించాడు. షుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణకు తక్షణం నిధులు మంజూరు చేయాలని పవన్ కళ్యాణ్ ప్రభుత్వానికి సూచించారు. లేనిపక్షంలో తానే స్వయంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. గత నెల రోజుల నుండి షుగర్ ఫ్యాక్టరీ సమస్యలపై వివిధ రాజకీయ పార్టీలతో కలిసి జనసేన పార్టీ పలు ఆందోళనలో పాల్గొంది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ, మంత్రి అయ్యన్న 22 కోట్లు నిధులు మంజూరయ్యాయని ప్రకటనలు విడుదల చేశారు. దీనికి అనకాపల్లి జనసేన పార్టీ స్పందిస్తూ కొణతాల సీతారం ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిరసనకు దిగారు. టిడిపి నాయకులు షుగర్ ఫ్యాక్టరీ ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని దీనికి సంబంధించిన జీవో కాపీని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు ప్రకటన చేసిన 22 కోట్లు ఫ్యాక్టరీ అప్పులకే సరిపోతాయని కార్మికుల జీతాలు ఫ్యాక్టరీ ఆధునీకరణకు మొత్తం 60కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించే వరకు వరకు తమ ధర్నా కార్యక్రమం కొనసాగుతుందని కొణతాల సీతారాం అన్నారు.

### ముందుగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

## జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : తగరపువలస లో అనిట్స్ విద్యార్థులు ముందు గా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన 47 ఎస్త్ర ల కేక్ ఆలీవర్ రాయి కట్ చేసి అందరికి పంచిపెట్టారు అనంతరం అలివర్ రాయి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను నెరవేర్చే దిశగా యువత అందరూ ముందుకు రావాలని యువతే భావి భారత దిశ నిర్దేశ కులు గా ఉన్నారని యువత మాత్రమే ఎటు వంటి మార్పు అయినా తీసుకు రాగలరని విద్యతోపాటు ఉన్నత సంస్కృతి మరియు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, సేవా దృక్పథంతో యువత ముందుకు నడవాలని ప్రోత్సహించారు. అలాగే పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలతో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు భీమిలీ నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించడానికి కార్యచరణ రూపొందించా మన్నారు. అలాగే వివిధ ప్రాంతాలలో 500 మందికి ఆటో డ్రైవర్లకు దుస్తులు, 3 ప్రాంతాలల్లో రక్త దాన శిబిరాలు, అన్ని మండలాలలో ఉన్న హాస్పిటల్స్ లో బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ, 5 ప్రాంతాలలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి చివరకు భీమిలి గంట స్తంభం వద్ద బహిరంగ సభ తో వేడుకలు ముగుస్తాయి అన్నారు. ఇందులో విద్యార్థులుతో పాటు జనసేన పార్టీ కార్యకర్తలు రాజు, సతీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అడవులు, వణ్యప్రాణులను సంరక్షించాలి

### -మానవుని స్వలాభం కోసం అంతరించిపోతున్నాయి - వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



సదస్సు సంచికను విడుదల చేస్తున్న వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఆంధ్రాయూనివర్శిటీ : అడవులు, వన్య ప్రాణులను సంరక్షించాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో పర్యావరణ శాస్త్ర విభాగ ఆచార్యులు పి.ఎస్ రాజశేఖర్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‘ కన్జర్వేషన్ స్టేటస్ అండ్ రిజైలెన్స్ ఆఫ్ ఇండియన్ వైల్డ్‌లైఫ్’ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మానవుడి స్వలాభం కోసం ప్రకృతి వినాశనానికి పాల్పడుతున్నారన్నారు. విచక్షణా రహితగా అడవులు నరికివేత, వణ్యప్రాణుల వేట జరుగుతోందన్నారు. వీటిని నియంత్రించడం ఎంతో అవసరమన్నారు. ప్రకృతితో కలసి జీవించడం అలవరచుకోవాలన్నారు. మానవుడు చేస్తున్న చర్యలపై ఆత్మావలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి మాట్లాడుతూ భారతీయులు పకృతిని అరాధిస్తారన్నారు. ప్రకృని జీవనంలో భాగంగా చేసుకోవడం మన సాంప్రదాయ మన్నారు.వృక్షాలను పూజించడం వంటి మంచి సాంప్ర దాయాలు, వృక్షాలను పరోక్షంగా సంరక్షిస్తాయన్నారు.

మానవుడు తన ఆలోచన విధానాన్ని మార్చుకుని ప్రకృతితో మమేకమై జీవనం సాగించడం అలవాటు చేసుకోవాలన్నారు. తద్వారా ప్రకృతి, జీవరాసుల సంరక్షణ సాధ్యపడుతుందన్నారు. విభాగాధిపతి ఆచార్య టి.భైరాగి రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతీ జీవికి ఒక ప్రత్యేకత, బాధ్యత ఉంటుందన్నారు. కొన్ని జీవరాసులు అంతరించిపోవడం వలన సమతుల్యత దెబ్బతింటుందన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు మాట్లాడుతూ వృక్ష, జీవ నాశనం పెను సమస్యలకు దారితీస్తుందన్నారు. పర్యావరణ వ్యవస్థలో అసమతుల్యతకు దారితీసే అవకాశం ఉందన్నారు.

చీఫ్ కన్జర్వేటరర్ ఆఫ్ ఫారెస్ట్ రాహుల్ పాండే మాట్లాడుతూ రాష్ట్రంలో శేషాచలం కొండలు అరుదైన ఎర్రచందనానికి, శ్రీశైలం అడవులు పులుల సంరక్షణ కేంద్రానికి, మడ అడవులు, కొల్లేరు సరస్సు వంటివి రాష్ట్రానికి ప్రత్యేకతను సంతరిస్తున్నాయన్నారు. విశాఖ నగరానికి అధికశాతం ఆక్సిజన్‌ను అందించే కేంద్రంగా కంబాళకొండ నిలుస్తుందన్నారు.

## సమవేదన

### ‘స్వర్ణ మందిరం’

సిరపూదుల చిన్నది
భలే, భలే గున్నది రంజుభలేగున్నది
అదినా ఇంటి పేరు అన్నది
స్వర్ణ మంజిరినన్నది
సోకు మీద ఉన్నది
స్వర్ణ మందిరం లాంటి
బ్యాడీ బిల్డింగ్ ఉన్న దానినన్నది
నా కనురెప్పలు ఆర్పనివ్వకుండ ఉన్నది
అయస్కాంతంనన్నది
స్వర్ణమంతా ఉన్నది
నా స్వర్ణ మందిరంలో అన్నది ...॥సిర॥
గజ్జెలు కట్టింది గల, గల లు మ్రోగిస్తున్నది
నర్తకినన్నది - నాట్యమాడుచున్నది
దాహం - దాహం గున్నదంటేను
గుటకలు వేస్తున్నావు
నీ దాహం తీరుస్తానన్నది
జాప్యం చేస్తేను పై అంతస్తుకు ఎక్కుతానన్నను
స్వర్గ సీమ తారలల్లా!
నాలానే తల్క్ - తల్క్‌నుంటరు
పై రుచులకు ఎగబాకరనేల
వాళ్లు అదే పనిలో ఉంటరు
బిజీ - బిజీగ ఉంటరు
కాల్‌షీట్ ఉన్నదా అన్నది ...॥సిర॥
ఆ, కట్టె, ఆ, కట్టు చీరనిండా పువ్వులే;
ఏ పువ్వుని ముద్దెట్టాలో తెలియకున్నది
గగన కుసుమమై మెరియాడుచున్నది
జ్యూవెల్లరీ షాపులల్లా! దీని ముందు
భళాదూర్ అన్నవి
ఆ, చూపుల్లో - కైపులు
ఆ, ఒంపుల్లో - సొంపులు
ఆ, గెంతుల్లో - తకదినలు
తల్చుకుంటే - తనివి తీర్చుకోవాలని ఉన్నది ...॥సిర॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 77029771293

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : షష్ఠి రా.6.34; భరణి రా.7.11; ఉ.శే.వ. 6.26న | శనివారం 01-09 -2018

a **మేషం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. b **వృషభం** : కొంతమంది సూటిపోటి మాటలు పడ టం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు.సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు.c **మిథునం** : మీరు చేసే పను లకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యు లకు బహుమతులను అందజేస్తారు. d **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహుమతులను అందజేస్తారు. మీలోని శక్తి సామ ర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు.e **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు , లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యో గస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. f**కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అను కూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది.g **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది.h **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. i **ధనుస్సు** :వ్యాపా రాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. j **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్న తనంగా భావించ˘కండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చు కోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యం తరరాలెదుర్కోవలసి వస్తుంది.k **కుంభం** : చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసు కుంటారు. L **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి.

## సన్మార్గమే నిర్ధేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. తేత్రాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయన వాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు,

## సంకీర్తన

ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.






## ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారుగా ఎం. సువర్ణబాయి



భీమునిపట్నం : స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారు ఎం. సువర్ణ బాయి శుక్ర వారం బాధ్యతలు చేప ట్టారు. ఆమె కలెక్టర్ ఆఫీస్ లో ఈ సెక్షన్ లో విధులు నిర్వహించి ఇక్కడకి బదిలీ పై వచ్చారు. ఇక్కడ విదులు నిర్వహించిన జయలక్ష్మి బదిలీపై వెళ్లారు. ఆమె విలేఖరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి రెండు నెలలపాటు వోటర్ నమోదు కార్యక్రమం జరుగుతుందని 18 సంవత్సరాలు నిండి న వారు అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని వోటర్ లిస్టు లో పేరు లేకపోయినా వారు మళ్లీ దరఖాస్తు పెట్టు కోవాలని ఆమె అన్నారు.

## నేడు బాబ్జి జన్మదిన వేడుకలు నిర్వహించొద్దు

మాజీ అనకాపల్లి మార్కెట్ కమిటి వైస్‌ఛైర్మన్ కె.వి.అర్

పరవాడ: పరవాడ మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జి జన్మదిన వేడుకలు శనివారము అబిమానులు, కార్యకర్తలు ఎవరు నిర్వహించొద్దని మాజీ అనకాపల్లిమార్కెట్ కమిటివైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ తెలిపారు. అయన శుక్రవారమువిజయభాను ప్రతినిదితో మాట్లడుతూ కేరళప్రజలుఅపత్కాలంతో వున్నందున వేడుకులురద్దుచేసామని అన్నారు. నేడుబాబ్జి జన్మదినం జరిపుకోకుండా గండిబాబ్జితోకలిసి కార్యకర్తలు,అబిమానులుతో కేరళవెళ్ళి బాద్యతలుకుపదిలక్షలువరకు సహయ కార్యక్రమాలు చేపడుతామని అయన తెలిపారు.

# భీమా పంపిణీ



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 22వ వార్డు ఎగువపేటలో మరణించిన తితాడ లక్మి (52) కి చంద్రన్న బీమా క్రింద రాష్ట్ర ప్రభుత్వం 30,000/- లు మంజూరు చేయడం అయింది. మరణించిన ఆమె యొక్క కుమార్తె నామిని అయిన తితాడ రేణుక కు ముందస్తుగా 5,000/-లు డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు అందజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పైడిపల్లి నర్సింగరావు, గూడుపు రాజు, పూతి శంకర్ రెడ్డి, బీమా మిత్ర పోతిన వెంకట లక్మి తదితరులు పాల్గొన్నారు.

## సంగీత సాహిత్యాలకు ఆటపట్టు ఆదిభట్టు – భీశెట్టి బాబ్జీ

విజయనగరం: సంగీత సాహిత్యాలకు ఆటపట్టు ఆదిభట్టు అని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గాంధీ పార్కు(వెన్‌లాక్ లైబ్రరీ)లో ఏర్పాటు చేసిన ఆదిభట్ల నారాయణదాసు జయంతి ఉత్సవంలో పాల్గొని మాట్లాడుతూ నుదుట మెరిసే కుంకుమ బొట్టు, పసిడి రంగు పంచెకట్టుతో తెలుగువారి ఔన్నత్యానికి తలకట్టుగా నిలిచిన నారాయణదాసును నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని, బహుముఖ ప్రజ్ఞాశాలి ఆదిభట్ల వంటి మహనీయులు అరుదుగా జన్మిస్తారని అన్నారు.

అభినవ గంధర్వుడైన ఆదిభట్ల 1919 నుండి 1936 వరకు విజయరామ గాన కళాశాల ( సంగీత కళాశాలకు) ప్రిన్సిపల్‌గా సేవలందించారని అన్నారు.

కార్యక్రమంలో తొలుత తెలుగుభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌తో కలసి ఆదిభట్ల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి సలహాదారు సుభద్రాదేవి, యువసత్తా అధ్యక్షులు పి ఎన్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



లార్డ్ వెల్‌నక్ లైబ్రరీలో ఆదిభట్ల ఉత్సవం

# 2న సబ్బవరంలో శ్రీ కృష్ణ జయంతి వేడుకలు

## జిల్లాస్థాయి ముగ్గుల పోటీలు





సబ్బవరంలో శ్రీకృష్ణాష్టమికి ముస్తాబైన శ్రీ కృష్ణ మందిరం

సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం శ్రీ కృష్ణ మందిరంలో ఈనెల 2(ఆదివారం) శ్రీ కృష్ణ జయంతి మహోత్సవ వేడుకలు నిర్వహించబడునని ఆలయ కమిటీ నిర్వాహకులు శుక్రవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు.

శ్రీ కృష్ణ మందిరంలో విళంబి నామ సంవత్సర సప్తమి శనివారం నుండి ఆదివారం వరకు శ్రీకృష్ణ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించ బడునని తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటల నుండి శ్రీ కృష్ణుడికి విశేష పూజలు, అభిషేకాలు జరుగుతాయి.

8గంటలకు గుడి దగ్గర టీటీడీ సేవా సమితి సభ్యులచే 'భగవద్గీత' చెప్పబడును. 9 గంటల నుండి జిల్లాస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించబడును. మొదటి బహుమతి రూ.2,016లు, రెండవ బహుమతి రూ.1,016లు, మూడవ బహుమతి రూ.516లు బహుమతులు ఇవ్వబడునని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు 1వ సంవత్సరం నుండి 12 సంవత్సరాల పిల్లలకు శ్రీ కృష్ణ వేషధారణ పోటీలు జరుగును. గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వబడును.

6గంటలకు 'ఉట్ల సంబరం' జరుగును, రాత్రి 8 గంటలకు డ్యాన్స్ బేబి డ్యాన్స్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును. పై కార్యక్రమలన్నింటికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరిస్తారని ఆలయ కమిటీ వారు కోరారు.

**గమనిక : ప్రతి శనివారం శ్రీకృష్ణ ఆలయంలో అభిషేకాలు మరియు ప్రతి ఏకదాశి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించబడును.**

## ఫ్యాక్షనిస్టు జగన్: మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు విమర్శ



విజయనగరం: ప్యాక్షన్ రాజకీయాలకు అలవాటుపడ్డ వై.ఎస్.ఆర్.సి.పి అధినేత జగన్ మరోమారు తన నిజరూపం బయట పెట్టుకున్నారని భూగర్భ, గనుల శాఖామాత్యులు ఆర్.వి.సుజయ్ కృష్ణ రంగారావు ఆరోపించారు. ఖు్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తాను ఈనెల 28వ తేదీన ' నారా హమారా, తెలుగు దేశం హమారా ' ముస్లిం సోదరులన సభలో అల్లర్లకు పాల్పడ్డ వ్యక్తులను ఒక పథకం ప్రకారం పంపించారని విమర్శించారు. అమాయకులైన ముస్లింలను పావులుగా చేసుకుని నంద్యాల నుంచి గుంటూరు సభకు హాజరై అల్లర్లు సృష్టించాలని పన్నాగం పన్నారని ఆయన తెలిపారు. పోలీసులు అప్రమత్తకావడంతో సభ సజావుగా సాగిందని అన్నారు. తన స్వార్థంకోసం జగన్ రాష్ట్రంలో శాంతిబధ్రతలకు విఘాతం కల్గిస్తున్నారని ఆరోపించారు. జగన్ నీచరాజకీయాలు చెల్లవని ఆయన అన్నారు.

# నేటి నుంచి జీవిత బీమా వారోత్సవాలు

### విశాఖ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్‌పి. రమేష్ బాబు



విశాఖపట్నం: భారతీయ జీవిత బీమా సంస్థ పరిధిలో విశాఖపట్నం డివిజన్ అత్యుత్తమ ఫలితాలు సాధించి టాప్ ర్యాంకులో నిలిచినట్టు విశాఖ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ పి. రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం నగరంలోని ఎల్ ఐ సి ప్రధాన కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్థ 62వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా అన్ని సంస్థల్లోనూ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. విశాఖపట్నం డివిజన్ పరిధిలో విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో మొత్తం 20 ఎల్ ఐ సి శాఖలు, మరో 13 సాటిలైట్ కార్యాలయాలను కూడా ప్రారంభించి ఉత్తరాంధ్రా జిల్లాల ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నట్టు వివరించారు. దీనిలో భాగంగానే విశాఖపట్నం డివిజన్ బృహత్తర పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రధానంగా విద్యార్థి దశ నుంచే బీమా, విద్యా సహకారం, క్లెయిమ్‌లు తదితర అంశాలపై అవగాహనా కార్యక్రమాలు చేపడుతూ, స్కూళ్లలో పోటీలు, స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు కూడా ఇస్తున్నట్టు తెలియచేసారు.

విశాఖపట్నం డివిజన్‌లో గత ఆర్థిక సంవత్సరానికి 270217 పాలసీలను చేయగా, మొదటి ప్రీమియం గా రూ. 401 .4 కోట్లను వసూలు చేసి గొప్ప రికార్డు కూడా నెలకొల్పడం జరిగిందని ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,14, 000 పాలసీల లక్ష్యానికి గాను ఇప్పటికే లక్షకు పైగా టార్గెట్ పూర్తి చేసి, దక్షిణ మధ్య జోన్‌లోనే (ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో) మొదటి స్థానంలో నిలిచినట్టు వివరించారు. ఈ ఏడాది మొదటి ప్రీమియంగా రూ 450 కోట్లకు నిర్దేశించగా, ఇప్పటికే రూ. 117 కోట్ల టార్గెట్ చేరుకున్నామన్నారు. విశాఖ డివిజన్ గత ఏడాది మొత్తం 1,15,379 క్లెయిమ్‌లను రూ. 713 కోట్లు చెల్లించి నూటికి నూరు శాతం లక్ష్యాన్ని, డెత్ క్లయిములు రూపంలో 143 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. విశాఖ డివిజన్‌లో సెప్టెంబర్ మొదటి వారం ఉత్సవాలు జరుగుతాయి, కస్టమర్ మీట్, బడి పిల్లల పోటీలు, మెరిట్ విద్యార్థులకు స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాలు తదితర కార్యక్రమాలు అన్ని శాఖల్లోనూ జరుగుతాయని తెలిపారు. రానున్న కాలంలో ప్రయివేట్ రంగానికి ధీటుగా లక్ష్య సాధన చేరుకునేందుకు సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నట్టు వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ ఎం విద్యా ధర రావు, కస్టమర్ రిలేషన్స్ మేనేజర్ సత్యనారాయణలు పాల్గొన్నారు.

# జిల్లాలో 31 మంది ఎస్‌ఐ లకు బదిలీలు



జిల్లా ఎస్పీ జి.పాలరాజ్

విజయనగరం: జిల్లాలో 31 మంది సబ్-ఇన్స్‌పెక్టర్లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ జి.పాలరాజ్ విశాఖ రేంజ్ డిఐజి సి.హెచ్. శ్రీకాంత్‌కు ప్రతిపాదించగా ఈ మురకు బదిలీ ఉత్తర్వులకు ఆమోదం లభించింది. వివరాల్లోకి వెళితే...


పరిపాలనా సౌలభ్యం కోసం ఎస్.ఐల బదిలీలు జరగుతున్నాయని ఆయన తెలిపారు. జె.తారకేశ్వర రావు భోగాపురం పి.ఎస్ నుంచి గజపతినగరం, హెచ్.ఉపేంద్ర నెల్లిమర్ల పి.ఎస్ నుంచి భోగాపురం, పి.నారాయణరావు గంట్యాడ పి.ఎస్ నుంచి నెల్లిమర్ల, పి.రమేష్ నాయుడు బూర్జివలస పి.ఎస్ నుంచి గంట్యాడ, ఎస్.శ్రీనివాస రావు గరివిడి పి.ఎస్ నుంచి తెర్లాం, పి.చంద్రశేఖర్ తెర్లాం పి.ఎస్ నుంచి జామి, బి.లక్ష్మణరావు జామి పి.ఎస్ నుంచి రామబద్రాపురం, టి.కాంతికుమార్ చీపురుపల్లి పి.ఎస్ నుంచి పెదమానాపురం, పి.అశోక్ కుమార్ విజయనగరం రెండవ పట్టణ పి.ఎస్ నుంచి సాలూరు, ఫేక్ ఫకృద్దీన్ సాలూరు ఒకటి పి.ఎస్ నుంచి విజయనగరం టూటౌన్, ఎం.రాజేష్ విజయనగరం ఒన్‌టౌన్ పి.ఎస్ నుంచి కొమరాడ , పి.దినకర్ కొమరాడ పి.ఎస్ నుంచి డిప్యూటీ స్పెల్ బ్రాంచ్ విజయనగరం , ఎం.కృష్ణమూర్తి వల్లంపూడి పి.ఎస్ నుంచి పూసపాటి రేగ, జి.కళాధర్ పి.రేగ పి.ఎస్ నుంచి విజయనగరం ట్రాఫిక్‌కు, బి.సాగర్‌బాబు విజయనగరం ట్రాఫిక్ నుంచి వల్లంపూడి పి.ఎస్, పి.వరప్రసాద్ గజపతినగరం పి.ఎస్ నుంచి బొండపల్లి, ఎస్.సుదర్శన్ బొండపల్లి పి.ఎస్ నుంచి

ఆంద్ర, ఎస్.భాస్కరరావు ఆంద్ర పి.ఎస్ నుంచి బూర్జివలస, వి.పాపారావు చినమేరంగి పి.ఎస్ నుంచి బుదరాయవలస, పి.నారాయణరావు బుదరాయవలస పి.ఎస్ నుంచి చినమేరంగి, కె.కిరణ్‌కుమార్ నాయుడు ఎల్విన్‌పేట పి.ఎస్ నుంచి గరివిడి, వి.లోవరాజు విజయనగరం ఒన్‌టౌన్ పి.ఎస్ నుంచి పార్వతీపురం రూరల్, వి.జ్ఞానప్రసాద్ పార్వతీపురం రూరల్ పి.ఎస్ నుంచి ఎల్విన్‌పేట, ఐ.దుర్గాప్రసాద్ విజయనగరం టూటౌన్ పి.ఎస్ నుంచి

చీపురుపల్లి, ఆర్.వాసుదేవ్ అటాచ్ టు విజయనగరం ట్రాఫిక్, బి.సేరేంద్రనాయుడు జిల్లా స్పెషల్ బ్రాంచ్ నుంచి బాడంగి పి.ఎస్, డి. రవికుమార్ బాడంగి పి.ఎస్ నుంచి జిల్లా స్పెషల్ బ్రాంచ్ , యు.మహేష్ భోగాపురం పి.ఎస్ నుంచి పార్వతీపురం టౌన్, ఎస్.అమ్మినాయుడు బొబ్బిలి పి.ఎస్ నుంచి

ఎస్.కోట, వి.ప్రసాదరావు మక్కువ జిల్లా పి.ఎస్.నుంచి బొబ్బిలి, కె.కృష్ణప్రసాద్ కన్వర్న్ ఎస్.ఐ అటాచ్ టు మక్కువ పి.ఎస్ నుంచి మక్కువ బదిలీ అయిన ఎస్.ఐలు వెంటనే పనిచేస్తున్న స్థానం నుంచి రిలీవ్ అయి బదిలీ స్థానాల్లో రిపోర్టు చేయాలని ఎస్.పి.పాలరాజ్ ఆదేశించారు.

## రేపు లాఫింగ్ క్లబ్ హాస్యామృతం




అనకాపల్లి : పట్టణంలో గౌరీ సేవా సంఘంలో ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో హాస్యామృతం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు మళ్ల సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఇమంది ఈశ్వరరావు ఆధ్వర్యంలో విశాఖపట్నం హాస్య ప్రియ కామెడి క్లబ్ వారు ఈ కార్యక్రమంలో పాల్గొని నాన్ స్టాప్ నవ్వుల వాన కురిపిస్తారని చెప్పారు. హాస్యాభిమానులు, పాల్గొనాలని కోరారు. ముఖ్య అతిధులుగా అనకాపల్లి సిఐ అవతారం పాల్గొంటారని చెప్పారు. శ్రీనివాస ఎలక్ట్రానిక్ అధినేత ఈ కార్యక్రమానికి సహ సమర్ప కులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. హాస్యాభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## దీవిస్ కంపెనీ వారి సహకారంతో గ్యాస్‌స్టవ్‌లు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ పంచాయతీలో దీవిస్ కంపినీ వారి సహకారం తో సుమారు 1,96,000 విలువ చేసే 140 గ్యాస్ స్టవ్ లు జెడ్పిటిసి సరగడ.అప్పారావు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కర్రల పోయ్యలు ద్వారా వచ్చే పొగ పీల్చడం వల్ల అనేక రకాల వ్యాదులు వస్తున్నాయని వాటిని నివారించడానికి దీవిస్ కంపెనీ వారు అన్ని గ్రామాల్లో మహిళలకు ఈ గ్యాస్ స్టవ్ లు పంపిణి చేస్తున్నారనీ అన్నారు.ఈ కార్యక్రమం లో చిప్పాడ పంచాయతీ కార్యదర్శి నరసింగరావు,దీవిస్ కంపినీ అదికారులు ఈ.నాగరాజు,డి.సురేష్ కుమార్,పి.శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక ఆలయంలో శ్రావణ శుక్రవార పూజలు



అనకాపల్లి : పట్టణంలోని నూకాంబికఅమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక శ్రావణమాస పూజలు నిర్వహించారు. ఉదయం నుండి ఈ పూజలు వేదపండితుల మంత్రోశ్చరణల మద్య అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పాలాభిషేకాలు, షమీపూజ అనంతరం 100 మంది మహిళలు పలువురు దంపతులు పాల్గొని ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ కొణతాల వెంకటరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

## మాకవరపాలెం తహశీల్దార్‌గా శ్రీనివాసరావు



మాకవరపాలెం : మాకవరపాలెం మండలానిని నూతన తహశీల్దార్‌గా వై.శ్రీనివాసరావు నియమితు ల య్యారు. శ్రీకాకుళం జిల్లాలో తహశీల్దార్‌గా చేస్తూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మాకవరపాలెం తహశీల్దార్‌గా శుక్రవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసరావు విలేకరులతో మాట్లా డుతూ భూ సమస్యలు పరిష్కరిం చడం ప్రధాన ద అష్టి సారిస్తానని ఆయన తెలిపారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు.

## 2న ఎలయన్స్‌క్లబ్ పురస్కార ప్రదానోత్సవం

విజయనగరం: ఎలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ ఆదివారం ఉద యం 10 గంటలకు లార్వెన్స్ పాఠశాలలో పురస్కార ప్రదా నోత్సవం ఉందని క్లబ్ గవర్నర్ సముద్రాల గురు ప్రసాద్ తెలిపారు. 5వ తేదీన ఉపా ధ్యాయ దినోత్సవాన్ని పురస్క రించుకుని అవార్డుల కోసం 250 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 25 మంది ఎంపికయ్యారని, ఎంపికైన ఉపాధ్యాయులు,లెక్చరర్లకు పి ఎన్ వి లక్ష్మీనారాయణ, ఎం.ఎల్.సి గాదె శ్రీనివాసుల నాయుడు, భీశెట్టి బాబ్జీ, కె ఆర్ డి ప్రసాదరావుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను, ప్రదానం చేస్తారు.

**టైటిల్ డీడ్ పుస్తకం పడిపోయినది**

**నాకు ఆత్రేయపురం మండలం, లొల్ల గ్రామంలో సర్వే నెం.68-3 రులో య 0-52 1/2 ట్లు వ్యవసాయం భూమి కలదు. సదరు భూమికి మంజూరు కాబడిన 227111 (పట్టా నెం.992) నెంబరు గల టైటిల్ డీడ్ లొల్ల గ్రామంలో ఎక్కడో పడిపోయినది. దొరికినవారు దయచేసి ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు. ముదునూరి సోమరాజు, తండ్రి: రాజంరాజు, ఆత్రేయపురం, ఆత్రేయపురం మండలం. సెల్ నెం. 94408 65700.**

**CHANGE OF NAME**

**I, Karlapudi Chinnapapa (old name) Residing at D.No.52-1-5, Behind Bhoolokamatha temple Old Resapuvanipalem P&T Colony Visakhapatnam (Urban) Visakhapatnam 530013 Shall hence forth be known as Talluri Vijaya Rekha (new name) W/o Talluri Ramachandra Rao**

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు టిడిపి లక్ష్యం



రావులపాలెం: రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద స్పెషల్ ఆఫీసర్ జి. రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన గ్రామ దర్శిని కార్యక్రమానికి శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో తన హయాంలో రావులపాలెం మండలంలో అనేక అభివృద్ధి పనులు చేసామని, రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేసామని తెలిపారు. రాష్ట్రం సంక్షోభంలో ఉన్నా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, గతంలో ఉన్న పింఛన్లు రెట్టింపు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయడమే కాక, ఒంటరి మహిళలకు సైతం ఆసరాగా ఉండేందుకు వారిని అన్ని విదాలా ఆదుకునేందుకు ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ సందర్భముగా కొత్తగా మంజూరైన 89 మంది ఒంటరి మహిళలకు, 37 మంది మత్స్యకారులకు ఫించన్లు అందజేసారు. అనంతరం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిఎమ్ఎస్ ఛైర్మన్ కెవి సత్యనారాయణరెడ్డి, ప్రత్యేకాధికారి ఎమ్.శేషగిరిరావు, గుత్తుల పట్టాభిరామారావు, కుడిపూడి శ్రీనివాసు, పోతుమూడి విజయలక్ష్మి, కెవి రామిరెడ్డి, జక్కంపూడి వెంకట స్వామి, తహశీల్దారు బి.వెంకటేశ్వరరాజు, కార్యదర్శి ఎల్. దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రథసారథి హరికృష్ణకు శ్రద్ధాంజాలి



విశాఖపట్నం : 39వ వార్డు మాధవధార బిర్లా జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు ఆధ్వర్యంలో కీర్తిశేషులు నందమూరి హరికృష్ణకి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిముషాలు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి సనపల పాండు రంగారావు, తెలుగుయువత నాయకులు మూల రాము, పేడాడ సత్యనారాయణ, నాయకులు ఎం నాగన్న, కె. అజయ్‌కుమార్, చక్రవర్తి, ఎం.ఎం. రావు, తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగు నీరులేక కష్టాలతో వేంగడ. గద్యావలస గిరిజన ప్రజలు

అనంతగిరి: మండలంలో వెంగడ పంచాయితీ వెంగడ, గద్యావలస గ్రామాలలో 2017 సంవత్సరము ఐటీడీఏ నిధులతో గ్రావిటీ పథకం రూ. 24లక్షలు మంజూరై రెండేళ్లు గడుస్తున్నప్పటికి ఇప్పటికి పనులు 25శాతం పనులు కూడ పూర్తి కాకపోవడం గమన్వర్వం గ్రామం మండల కేంద్ర నుండి సుమారుగా 50 కి...మీ దూరం కావడం తోనే ఉన్నతాధికారులు వెళ్లరు చూడరు అనే ధైర్యం తోనే గుత్తేదారులు. ,అధికారులు నిర్లక్ష్య వైఖరి అవళింబిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రావిటీ పనులు ఇప్పటి కైనా సత్వరమే పూర్తి చేసిఆదు కోవాలని గ్రామస్థులు స్థానిక ప్రజాప్రతినిధులు కోరుచున్నారు. పనులు పూర్తి చేయకపోతే గ్రామస్థులందరు ఐటీడీఏ ముట్టడిస్తుమని గ్రామస్థులు హెచ్చరించారు. గ్రామస్థులు ఇంటికి 2000/-చొప్పున చందా ఎత్తుకొని ప్రత్యామ్నాయంగా మంచినీటి సదుపాయం తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నామని మాజీ సర్పంచ్ డి.గంగన్న విలేకరులకు తెలిపారు .అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రావిటీ పనులు ప్రారంభించి త్రాగునీరు అందించాలని గిరిజన ప్రజలు కోరుచున్నారు.

## హరిక్రిష్ణమృతికి సంతాపం

తాళ్లరేవు: టిడిపి నేత సీనియర్ నటుడు నందుమూరి హరికృష్ణ అకస్మిక మృతి పార్టీకి తీరని లోటని జిల్లా టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి కాశీవిశ్వేశ్వరుడు అన్నారు. పొత్తూరులో గ్రామస్తులు హరిక్రిష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ ఏర్పడిన దగ్గర నుండి పార్టీ అభివృద్ధికి కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో దండుప్రోలు గోవిందమ్మ, డి. సతీష్, పి. వెంకటరావు, ఎం. వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కాజులూరు: గొల్లపాలెం గ్రామంలోని పిఎంపి అసోషియేషన్ భవనంలో సెప్టెంబర్ ఒకటో తేదీన నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని పిఎంపి అసోసియేషన్ మండల శాఖ అధ్యక్షుడు జీవీవీ సూర్యనారాయణ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరంలో కాకినాడ సూర్యగ్లోబల్ హాస్పటల్‌కు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని గుండె సంబంధిత వ్యాధులపై వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

## ఏఈవో వైయస్ఆర్ మూర్తి పదవీ విరమణ

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో అసిస్టెంట్ కార్యనిర్వహాధికారిగా పనిచేయుచు యాళ్ల.శ్రీరామచంద్రమూర్తి వైయస్ఆర్ మూర్తి రిటైర్మెంట్ కార్యక్రమం శుక్రవారం శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మండపము నందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దేవస్థానం కార్య నిర్వహాధికారి మారిశెట్టి జితేంద్ర, అసిస్టెంట్ కమిషనర్ ఈరంకి జగన్నాదరావు, దేవస్థానం పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన లోకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు

కొత్తపల్లి: కొత్తపల్లి మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మచ్చ తాతాజీ రావు (అప్పాజీ) జనసేన తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ తనకు కట్టబెట్టిన అన్ని పదవులకు సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి, జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. అనంతరం స్వగ్రామం విచ్చేసిన అప్పాజీ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ ఆ పార్టీ కార్యక్రమాలు సిద్ధాంతాలు నచ్చి ప్రజలకు సేవ చేయాలనే ఆశాభావంతో జనసేన పార్టీలో చేరాను, పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి ఒక కార్యకర్తల పని చేస్తానని తెలిపారు. గతంలో కొత్తపల్లి మండలం ఎండపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా 2006 నుండి 2011 వరకు, పది సంవత్సరాలు కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 2013 నుండి 2016 వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా 2016 నుండి ఇప్పటివరకు పి సి సి సభ్యులుగా 2018లో రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన కోఆర్డినేటర్గా కూడా పని చేసారు.

## భోజనప్రియులను ఆకర్శిస్తున్న జీఆర్‌టి గ్రాండ్ ఫుడ్ ఫెస్టివల్

కాకినాడ: జీఆర్‌టి గ్రాండ్ ఫుడ్ ఫెస్టివల్ భోజనప్రియులనుఆకర్షిస్తుంది .స్దానిక జీఆర్‌టి గ్రాండ్ ఈనెల 24 నుంచి ప్రారంభించిన ఓరియంటల్ ఫుడ్ ఫెస్టివల్ .ఈఫుడ్ ఫెస్టివల్‌లో వందరాకాల రుచికరమై వంటకాలు అందుబాటులో ఉన్నాయని జనరల్ మేనేజర్ రాజురంగరాజన్ తెలిపారు.చైనీస్ వంటకాల కోసం ప్రత్యేకంగా చెన్నై నుంచి వంటకాల నిపుణులను(చెప్) అరువెండంను తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.మరింత నాణ్యమైన రుచికరమైన వంటకాలు సూప్‌లు తమ సంస్థ అతిధులకు (భోజన ప్రియులకు)స్వాగతం పలుకుతుందన్నారు. సందర్శకులకు మరింత సేవలు అందజేయడమే ప్రధానధ్యేయంగా తమ సంస్థ పనిచేస్తుందన్నారు. ఈ ఫుడ్‌ఫెస్టివల్ సెప్టెంబరు2 వరకు కొనసాగుతుంది. ఆసియాలో లభించే అన్నిరకాల రుచులను కాకినాడ ప్రజలకు పరిచయం చేస్తున్నామన్నారు.

## వైఎస్ పాలనలోనే అన్ని ప్రాంతాలకు సమన్యాయం

కాజులూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సమాన న్యాయం జరిగిందని వైఎస్ఆర్ సిపి మండల ప్రధాన కార్యదర్శి పోతురాఉ బాబురావు అన్నారు. శుక్రవారం గొల్లపాలెంలో జరిగిన దళిత నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని దళిత వాడలు వెనుకబడి ఉన్నాయన్నారు. వాటిని అభివృద్ధి చేయడం ద్వారా సామాజిక సమానత్వం తీసుకువచ్చి గ్రామాలను ప్రగతి పథంలో నడిపించేందుకు వైఎస్సార్ తన పాలనలో ఎంతగానో కృషి చేసారన్నారు. ఆయన మరణానంతరం మరలా దళితవాడలు పూర్వస్థితికి చేరుకున్నాయని ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్సార్ సిపి అధికారంలోకి వస్తేనే మరల దళితవాడలు పురోగతిలో పయనిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, మాత నుకారావు పచ్చిపాల సిద్ధార్థ కుమార్, మండల వైఎస్ఆర్ ఎపి సెల్ అధ్యక్షులు సూర్యచంద్ర మాజీ సర్పంచ్ పినిపీ గన్నిరాజు తదితర్లు పాల్గొన్నారు.

## ఇ.మర్రిపాలెం,పెదముషిడివాడ రైతులుతో గ్రామసభ



పరవాడ: మండలంలోని ఇ.మర్రిపాలెం, పెదముషిడివాడ ట్రైజంక్షన్ సంబందించిన రైతులుతో వుడా వి.సి.బసంత్ కుమార్ ,అర్ డిఒ తేజ్ భరత్ కలిసి సంయుక్తంగా గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. సుమారు 218 ఎకరాలు డి ఫారమ్ భూములు, స్వాదీనంలో వున్న భూములు వున్నాయిని అన్నారు. పట్టా భూమాకి ఎకరానికి 900 గజాలు స్దలం, స్వాదీనంలో వున్న స్దలానికి 450 గజాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ భూములు ఇవ్వడము వలన అ ప్రాంతంలో జాతీయ క్రీడామైదానం, శాటీలైట్ సిటీ వంటి రావడము వలన గ్రామలు అభివృద్దిపదంలో నడుస్తాయని అన్నారు. రైతులు ఎవరుకైనా ఎటువంటి సమస్యలువున్న ఈ నెల ఐదోవ తేదిలోపు తెలిపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వుడా ఈఒ మురళి, తహశీల్దార్ మల్లేశ్వరావు , విఅర్వోలు బి. శ్రీనువాసురావు, భూజంగిరావు, కార్యదర్శి ప్రసన్నకుమార్, నాయకులు దుల్ల రాము నాయుడు, బుజ్జి తథితర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయం

### అనంతగిరి ఎమ్ పీ పి గుజ్జెలపైడితల్లి

అనంతగిరి: మండలంలోని జీనబాడు పంచాయతీ జీనబాడు గ్రామంలో గల పంచాయతీ కార్యాలయంవద్ద ఈరోజు శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమం అనంతగిరి మండలప్రజాపరిషత్ అద్యక్షురాలు గుజ్జెలపైడితల్లి అద్యక్షతన జరిగినది ఈ కార్యక్రమములో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఈకార్యక్రమము ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలవద్దకు ప్రభుత్వ అదికారులు వచ్చి గతంలో జరిగిన పనులు తెలుసుకొని ఇంకా ప్రజలకు ఏమికావాలో తెలుసుకొని ప్రజలకు అవసరమైన పనులు మంజూరు చేయిస్తారని కనుక ప్రజలకు ఏమికావోలో అదికారులకు తెలియపరిచిన పనులు మంజూరు చేయిస్తారని అలాగేమన మండలం ఈ నాలుగు సంవత్సరాలలో ఇది వరకూ ఎన్నడూ లేనివిధంగా మన శాసనసభ్యులు కిడారి సర్వేశ్వరరావు ఆద్వర్యంలో అభివృద్ధి చెందుతుందని శాసనసబ్యులు ముఖ్యమంత్రి పద్ద నుంచి త్రాగునీరు. రహధారులు. చెక్ డాంలు. గృహాలు. మంజూరు చేయిస్తున్నారని ఏ మండలంలో లేనివిధంగా మనమండలం అభివృద్ధి చెందుతున్నదని ఆమెతెలిపారు.

ఈ కార్యక్రమములో అనంతగిరి మండలపరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ రామన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చెసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమములో ఈఓఆర్ డిమల్లేశ్వరరావు. పంచాయతీ రాజ్ ఏఈఈ మాణిక్యం. సీడీపీఓ శారధ గృహనిర్మాణ శాఖ ఏఈఈ. రవిబాబు .ఎమ్ జి యన్ ఆర్ ఈ స్ ఏపీ ఓ జగధీశ్వర్రావు. వీఆర్వీలు. మాజీ సర్పంచ్ . సురేష్ .ఎమ్పీటీసీ సలుగు దేవుడమ్మ. తెలుగుదేశం పార్టీ నాయ కులు సలుగు గంగునాయుడు .రమణబుజ్జి .పీ దేముడు ప్రజలు పాల్గొన్నారు

## 'నల్లా సూర్య చంద్రరావు' సేవలు చిరస్మరణీయం

### - 'కాపురత్న' చంద్రరావు వర్ధంతి సందర్భంగా నేతల ఘన నివాళి



అమలాపురం : ప్రజలకు సేవలందించమే పరమావధిగా పనిచేసిన కాపురత్న 'నల్లా సూర్యచంద్రరావు' చిరస్మరణీయుడని పలువురు నేతలు పేర్కొన్నారు. చేసిన సేవలు కలకాలం గుర్తుండి పోతాయని.. పదవులను ఆశించకుండా సేవచేసిన ఘనత చంద్రరావుకే దక్కుతుందన్నారు. శుక్రవారం చంద్రరావు వర్ధంతి సందర్భంగా అమలాపురం నల్లవంతెన వద్ద బైపాస్ రోడ్డు లో ఉన్న నల్లా సూర్యచంద్రరావు ఘాట్ వద్ద వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. వైకాపా రాష్ట్ర కార్యదర్శి, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, ఎఐసీసీ కార్యదర్శి గిడుగు రుద్రరాజు, రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ ఎజెవీబీ బుచ్చి మహేశ్వరరావు తదితరులు హాజరై చంద్రరావుకు ఘన నివాళి అర్పించారు. కాపు రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాప అధ్యక్షుడు మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణుమూర్తి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్, నల్లా చంద్రరావు తనయులు సంజయ్, అజయ్అ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, వివిధ పార్టీల ప్రముఖులు, కౌన్సిలర్లు ఆశెట్టి ఆదిబాబు, జనసేన నాయకులు యర్రా నాగబాబు, సూదా చిన్నా, తదితరులు పార్టీల కతీతంగా పాల్గొని చంద్రరావుకు నివాళి అర్పించారు. అలాగే మహిపాల వీధిలో మాజీ కౌన్సిలర్ కర్రి రాఘవ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అక్కడ ఉన్న చంద్రరావు విగ్రహానికి పూలమాలలు వేసి నేతలంతా నివాళి అర్పించారు.

నల్లా గార్డెన్స్‌తోపాటు కోనసీమలోని వివిధ మండలాల్లోని పలు గ్రామాల్లో సైతం చంద్రరావు వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా చేశారు. మార్కెట్ ప్రాంతంలోని చంద్రరావు యువసేన నాయకులు గంపల గోవింద్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో లూయి అంధుల పాఠశాల, హరిమనోవికాస కేంద్రంలలో విద్యార్థినీ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లా కుటుంబ సభ్యులతోపాటు చంద్రరావు అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకార సేవింగ్ స్కీమ్‌కు రూ. 4.52 కోట్లు నిధులు విడుదల

### - మంత్రి మల్లాడి

యానాం: మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సేవింగ్ స్కీమ్‌ద్వారా ఇచ్చే నిధులు రూ. 4.52 కోట్లు తోలివిడతగా శుక్రవారం విడుదల అయినట్లు పుదుచ్చేరి మత్స్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రతియేడాది మత్స్యకారుల సేవింగ్‌స్కీమ్‌లో 28,518 మందికి ఒక్కొక్కరికి రూ. 1500 నగదు చెల్లించగా రూ. 3000 కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. సుమారు రూ. 7.73కోట్లకు గాను రూ. 4.52 కోట్లు నిధులు విడుదల చేసిందన్నారు. ఎఎఫ్‌డిబి కేంద్ర మత్స్యశాఖ అధికారిణి ఈ స్కీమ్ పర్యవేక్షిచేందుకు శనివారం రాత్రికి యానాం రానున్నట్లు తెలిపారు.

సావిత్రి నగర్‌లో ఫిషింగ్ హార్బర్ సెప్టెంబర్ 14న మత్స్యశాఖ సెక్రటరీ తరుణ్‌శ్రీధర్, జాయింట్ సెక్రటరీ రమేష్, శంకర్ వస్తున్నారన్నారు. 14న మొదట ఫెసింగ్ ప్రారంభిస్తారని సెకెండ్ ఫేస్‌లో తలపెట్టనున్న నిర్మాణపు పనులను రూ. 20 కోట్లతో శంకుస్థాపన చేస్తారన్నారు. ప్లాట్‌ఫారం నిర్మాణం, సోలార్ లైటింగ్ నిర్మాణపుపనులను చేపడతారన్నారు. ఈ హార్బర్‌కు రక్ష హరిక్రిష్ణ ఫిషింగ్ హార్బర్‌గా నామకరణ చేస్తున్నామన్నారు. శనివారం రక్షహరిక్రిష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ప్రాన్స్ తిప్పలో రూ. 10 కోట్లతో ఫింగర్ జెట్టి నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఈ ఏడాది ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని యానాంలో నిర్వహించడానికి నిధులు విడుదలచేయాలని కోరామన్నారు. దీనికి అధికారులు అంగీకరించారన్నారు. సముద్రంలో చేపలు వేటాడే మత్స్యకారుల బోట్లు ఏ ప్రదేశంలో ఉందో తెలుసుకోవడానికి వారితో నేరుగా మాట్లా డడానికి జిటిఎస్ నూత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. యానాం, కారైకలం, మాహే, రాత్రిపగలు వేటాడే మత్స్యకారుల సమాచారం కోసం రూ. 96 లక్షలు నిధులు మంజూరుచేసి దీనికి సంబంధించి మత్స్యకారులు సెప్టెంబర్ కెల్లా దరఖాస్తులు అందచేయాలన్నారు.

**దోమలు నిర్మూలనకు అత్యాధునిక యంత్రాలు**

నియోజకవర్గంలో దోమల నిర్మూలనకు అత్యాధునిక పరిజ్ఞానంతో 30 మిషన్లతో దోమల నిర్మూలనకు చర్యలు చేపడుతున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి తెలిపారు. యానాంలో ట్రైల్ బేస్‌లో కిలోమీటరన్నర దూరంలోఉన్న దోమలను ఈ యంత్రం ద్వారా లాక్కొని నిర్మూలిస్తుందన్నారు. ఈ యంత్రానికి రూ. 75 వేలు వ్యయం అవుతుందని నెలకు మైంటేనన్స్ రూ. 4500 ఖర్చు అవుతుందన్నారు. కొన్ని ప్రాంతాలలో దోమల లార్వా ఎలా ఉత్పత్తి అవుతుందో ఒక టీమ్ దర్యాప్తుచేస్తుందన్నారు. సావిత్రి నగర్, దరియాలతిప్ప, గిరియంపేట దొమ్మేటివారిపేట, పరంపేట, అయ్యన్ననగర్, వైఎస్ఆర్ కాలనీ, కురసంపేట, ఓల్డ్‌రాజీవ్‌నగర్, బాలయోగి నగర్, ప్రాన్స్ తిప్ప, అగ్రహారం, భీమ్‌నగర్, యు.కె.వి. నగర్, కనకాలపేట, జిక్రియనగర్ పలుప్రాంతాలలో మూడు సంవత్సరాల పాటు మిషన్లతో హైదరాబాద్‌కు చెందిన ఐటిఐ లిమిటెడ్ కంపెనీతో ఈ దోమల నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. శనివారం ఆ కంపెనీవారు వచ్చి పరిస్థితులను పరిశీలిస్తారన్నారు. రూ. 25 లక్షలు నిధులు మున్సిపాల్టికి, ఉద్యోగుస్తుల జీతాల కోసం ప్రభుత్వం నిధులు విడుదలచేసిందన్నారు. జూలై నెలకు ఇవ్వవలసిన జీతలక్రింద ఈ నిధులు వెచ్చిస్తారన్నారు.

**బిజెపి అధ్యక్షులుకు కృతజ్ఞతలు**

వరదలవలన యానాంలో రూ. 100 కోట్లు నష్టం సంభవించిందని కేంద్ర బిజెపి అధ్యక్షులు అమిత్‌షా, పుదుచ్చేరి బిజెపి అధ్యక్షలు కేంద్ర హోంశాఖకు లేఖ ఇవ్వడం పట్ల మంత్రి మల్లాడి కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 15 రోజుల పాటు వరదలు, వర్షాలవలన నష్టం సంభవించిందని దానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 100 కోట్లునిధులు విడుదలచేయాలని కోరారన్నారు. కాని యానాంలో ఉన్న బిజెపి నాయకులు దానికి విరుదధంగా నిధులు విడుదలచేయవద్దని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాలలో అధికారంలో ప్రభుత్వం ఇచ్చే నిధుల చాలా తక్కువని ఇంకా ఎక్కువగా నిధులు ఇవ్వాలని కోరడం జరగుతుందన్నారు. 40 సంవత్సరాలలో గోదావరి వెంబడి ఉన్న 1200 ఎకరాలు వరదలవలన కోతకు గురయ్యాయన్నారు. గోదావరి మధ్యలో ఉన్న ఐలాండ్ భూములను పరిరక్షిం చేందుకు నిధులు కోరడం జరిగిందన్నారు. దానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు.

# పేపర్‌బాయ్ రివ్యూ

## చిత్రభాను




దర్శకుడు సంపత్ నంది స్వయంగా నిర్మించడంతో పాటు ఆయనే కథ, కథనాన్ని అందించిన చిత్రం కావడంతో %--%పేపర్‌బాయ్%--%కి మంచి ప్రచారమే లభించింది. మహేష్‌బాబు, ప్రభాస్ తదితర ప్రముఖులు కూడా ఈ సినిమా ప్రచారంలో ఓ చేయి వేశారు. పరిమిత వ్యయంతో తెరకెక్కుతున్న చిత్రాలు కూడా ఈ మధ్య విభిన్నమైన కథ, కథనాలతో ప్రేక్షకుల్ని అలరిస్తున్నాయి. ఆ రకంగా కూడా %--%పేపర్‌బాయ్%--% విడుదలకి ముందే ప్రేక్షకుల్ని ఆకర్షించింది. %--%గోల్కొండ హైస్కూల్%--, --%తను నేను%--% చిత్రాల్లో నటించిన సంతోష్ శోభన్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమా ఎలా ఉందో ఇప్పుడు తెలుసుకుందాం..

కథేంటంటే: ఇంజినీరింగ్ చదువుకున్న కుర్రాడు రవి (సంతోష్ శోభన్). పుస్తకాలంటే ఇష్టం. పేపర్‌బాయ్‌గా పనిచేస్తుంటాడు. ఓ పెద్దింటి అమ్మాయి ధరణి (రియా సుమన్). ఆమెకి కూడా పుస్తకాలంటే ప్రాణం. అలా రవి, ధరణి అభిరుచులు, భావాలు కలుస్తాయి. ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడుతుంది. అది ప్రేమకు దారితీస్తుంది. కానీ తన చెల్లెల్ని ఓ పేదింటి కుర్రాడికి ఇచ్చి పెళ్లి చేయడం ఇష్టం లేని ధరణి అన్నయ్యలు.. రవి తనకి తానే ఊరు వదిలిపెట్టి వెళ్లిపోయేలా చేస్తారు. అది తెలిశాక ధరణి ఏం చేసింది? ఇంతకీ రవి, ధరణి ప్రేమకథ సుఖాంతమైందా? లేదా? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ఎలా ఉందంటే: ఓ పేదింటి కుర్రాడు.. పెద్దింటి అమ్మాయి మధ్య సాగే ప్రేమకథే ఈ చిత్రం. ప్రేమలో నిజాయతీ ఉంటే చాలని చెప్పే ఈ కథలో కొత్తదనం అంటూ ఏమీ లేదు. నేపథ్యమే కాస్త కొత్తగా అనిపిస్తుంది. ముంబయిలో మేఘ (తాన్య హోప్) నిశ్చితార్థ వేడుకతో కథ మొదలవుతుంది. అక్కడ మేఘకి దొరికిన డైరీతో శివ, ధరణిల ప్రేమకథ మొదలవుతుంది. తొలి సగభాగం కథంతా కూడా ఆ ఇద్దరి మధ్య ప్రేమ చిగురించడం, కలిసి బతకాలని నిర్ణయించుకోవడం, ఆ తర్వాత ఓ చిన్న ఎడబాటుతో ముగుస్తుంది. మంచి పాటలు, అందమైన కెమెరా పనితనం మినహా తొలి సగభాగంలో చెప్పుకోదగ్గ విషయాలేమీ లేవు. శివ, అతని స్నేహితుల నేపథ్యంలో కామెడీ పండించడానికి ప్రయత్నించారు కానీ.. అది ఫలించలేదు. ప్రాసతో కూడిన సంభాషణలు తరచుగా వినిపిస్తుంటాయి కానీ అవి ఏ రకంగా కూడా సినిమాపై ప్రభావం చూపించవు. ద్వితీయార్థం కథలోనూ ఆసక్తికరమైన విషయాలేమీ లేవు.

ప్రతి సన్నివేశం ప్రేక్షకుడి ఊహకు తగ్గట్టుగానే సాగుతుంటుంది. పతాక సన్నివేశాలైతే మరీ సాధారణంగా అనిపిస్తాయి. పాత కథే అయినా.. సినిమా మొత్తం రిచ్‌గానే సాగుతుంది. కథానాయకుడు పేపర్‌బాయ్ అనే విషయం అప్పుడప్పుడు గుర్తు చేయడం మినహా ఆ పాత్రని నిజంగా ఓ



మధ్య తరగతి యువకుడిగా, ఆ జీవితానికి అద్దం పట్టేలా చూపించడంలో విఫలమయ్యాడు దర్శకుడు. ఛాయాగ్రాహకుడు సౌందర్ రాజన్ ప్రతి ఫ్రేమ్‌నీ అందంగా చూపించే ప్రయత్నం చేశాడు. దాంతో సినిమా మొత్తం రిచ్ ఫ్లేవర్‌లోనే సాగుతుంది. అలాగే నాయక, నాయికల మధ్య ప్రేమ పుట్టే సన్నివేశాల్ని కూడా బలంగా రాసుకోలేదు. ఒకట్రెండు చోట్ల అతని మంచితనం తెలుసుకోగానే ప్రేమలో పడుతుంది హీరోయిన్. ఆ సన్నివేశాలు వాస్తవానికి దూరంగా, అనుభూతి రహితంగా సాగుతాయి. పతాక సన్నివేశాలకి ముందు బిత్తిరి సత్తి చేసే హంగామా కాస్త నవ్విస్తుంది.

ఎవరెలా చేశారంటే: సంతోష్ శోభన్ తాను పోషిస్తున్నది పేపర్‌బాయ్ పాత్రని కాకుండా, ఇంజినీరింగ్ చదివిన యువకుడిననే విషయాన్నే ఎక్కువగా గుర్తు పెట్టుకుని నటించినట్టున్నాడు. ఆయన సంభాషణలు చెప్పిన తీరు, హావభావాలు ప్రదర్శించిన విధానం ఆ పాత్రని మించిపోయినట్టు అనిపిస్తాయి. రియా సుమన్ అందంగా కనిపించడంతో పాటు, మంచి భావోద్వేగాలు కూడా పలికించింది. తాన్య హోప్ పాత్ర చిన్నదే. ఆమె పాత్ర పరిధికి తగ్గట్టుగా నటించింది. బిత్తిరి సత్తి, విద్యుల్లేఖ రామన్ నవ్వించే ప్రయత్నం చేశారు. ఇక మిగిలిన పాత్రల గురించి చెప్పుకోవాల్సినంత ఏమీ లేదు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. సౌందర్ రాజన్ ఛాయాగ్రహణం సినిమాకి ప్రధానబలం. ముఖ్యంగా పాటల్ని చాలా బాగా చిత్రీకరించారు. రాజీవ్ కళా నైపుణ్యం అడుగడుగునా కనిపిస్తుంది. సంపత్ నంది రాసిన కథ, కథనాల్లో కొత్తదనం లేదు. అయితే మాటల పరంగా మాత్రం ఆయన ప్రయత్నం అడుగడుగునా కనిపిస్తుంది. దర్శకుడు జయశంకర్ అక్కడక్కడ మాత్రమే తన పనితనాన్ని ప్రదర్శించారు. నిర్మాణ విలువలు ఉన్నతంగా కనిపిస్తాయి.

### పెళ్ళికి సిద్ధం అవుతున్న

# రణబీర్ కపూర్, అలియా భట్!



పెళ్లి వార్త గురించి హాట్ హాట్ గా చర్చ జరుగుతోంది. రణబీర్ కపూర్, అలియా భట్ 2020 లో వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు పలు బాలీవుడ్ వెబ్ సైట్స్ కథనాలు ప్రచురిస్తున్నాయి. ప్రస్తుతం వీరిద్దరూ బ్రహ్మాస్త్ర అనే చిత్రంలో నటిస్తున్నారు. రణబీర్ కపూర్ కి రొమాంటిక్ వీరుడిగా బాలీవుడ్ జనాల్లో పేరు ఉంది. దీపికా పాడుకొనే, కత్రినా కైఫ్, సోనమ్ కపూర్ ఇలా పలువురు భామలతో రణబీర్ ప్రేమాయణం సాగిందనే వార్తలు ఉన్నాయి. వీటిలో దీపికా, కత్రినా కైఫ్ తో బ్రేక్ అప్ కావడం అప్పట్లో సంచలనం సృష్టించింది.

రణబీర్ కపూర్, అలియా భట్ ప్రేమ వ్యవహారం బాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. వీరిద్దరూ ఘాడమైన ప్రేమలో మునిగితేలుతున్నారని మీడియా మొత్తం ఢంకా బజాయించి చెబుతోంది. అందుకు తగ్గట్లుగానే వీరిద్దరూ పబ్లిక్ గా తిరగేస్తున్నారు. ఆమె మధ్యన సోనమ్ కపూర్ వెడ్డింగ్ రిసెప్షన్ లో చెట్టాపట్టాలేసుకుని కనిపించిన సంగతి తెలిసిందే. తాజాగా వీరిద్దరూ పెళ్లి విషయంలో కూడా ఓ క్లారిటీకి వచ్చేసినట్లు తెలుస్తోంది. బాలీవుడ్ మీడియాలో వీరి సినిమాల్లో కూడా రణబీర్ అద్భుతంగా రాణిస్తున్నాడు. సంజయ్ దత్ బయోపిక్ చిత్రం సంజుతో త్వరలో ఆడియన్స్ ని పలకరించేందుకు రణబీర్ సిద్ధం అవుతున్నాడు.

ఇటీవల తన పెళ్లి గురించి రణబీర్ అభిమానులకు సమాధానం ఇచ్చాడు. సోషల్ మీడియా చాట్ లో పెళ్లి ఎప్పుడు అని ఫాన్స్ అడిగిన ప్రశ్నకు రణబీర్ సమాధానం ఇచ్చాడు. త్వరలోనే ఉంటుంది అని చెప్పడం విశేషం.

# ప్రియుడితో మైకోనోస్ దీవిలో..



ఇండియన్ సినిమాల్లో వరుస అవకాశాలు దక్కించుకుంటూ దూసుకెళుతున్న బ్రిటన్ బ్యూటీ అమీ జాక్సన్ షూటింగులకు కాస్త గ్యాప్ దొరకడంతో తన బాయ్ ఫ్రెండ్ కింబర్లీ గార్నర్ దగ్గర వాలిపోయింది. ప్రస్తుతం ఈ జంట గ్రీస్ సమీపంలోని మైకోనోస్ అనే ఐలాండ్‌లో హాలిడే ఎంజాయ్ చేస్తున్నారు. ఇద్దరూ జలకాలాడుతున్న ఫొటోలు మీడియాలో హైలెట్ అయ్యాయి. బికినీలో అమీ జాక్సన్ చేస్తున్న విన్యాసాలు చూసి అభిమానులు సైతం ఆశ్చర్యపోతున్నారు. మైకోనోస్ దీవిలో చిల్ అవుతూ... అమీ జాక్సన్, కింబర్లీ గార్నర్ మైకోనోస్ దీవిలో ఏ రేంజిలో ఎంజాయ్ చేస్తున్నారో ఈ ఫొటో చూస్తే మీకే అర్థమవుతోంది. గతంలో ఈ ఇద్దరూ సూపర్ గర్ల్ సిరీస్‌లో కలిసి నటించారు. ఈ ఏడాది అంతా ఎంజాయ్ చేస్తూనే... 2018లో ప్రారంభం అయినప్పటి నుండి అమీ జాక్సన్ ఎంజాయ్మెంట్ మూమెంట్‌లోనే కనిపిస్తోంది.

గడిచిన ఆరు నెలల్లో నెలకు కనీసం ఒక వెకేషన్ అయినా వెళుతోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్టు చేస్తూ అభిమానులను ఎంటర్టైన్ చేస్తోంది.

ఆమె ఎంతో ఇష్టమైన దీవి గ్రీస్ సమీపంలోని మైకోనోస్ దీవి అంటే అమీ జాక్సన్‌కు చాలా ఇష్టం. సంవత్సరంలో కనీసం ఒక్కసారైన ఈ దీవికి వచ్చి రిలాక్స్ అయ్యేలా ప్లాన్ చేసుకుంటుందట. వరుస హాలిడేస్ అమీ జాక్సన్ కొన్ని రోజుల క్రితమే మోరాకో, ఇటలీ, యూనైటెడ్ స్టేట్స్‌లో పర్యటించింది. ఇపుడు మైకోనోస్ దీవిలో దర్శనమిచ్చింది. నెక్ట్స్ హాలిడే ఎక్కడికి వెళుతుందో అంటూ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# పెళ్లి ఆలోచనే లేదు..



అర్జున్‌రెడ్డి చిత్రంలో అందం, అమాయకత్వం కలబోసిన ప్రీతి పాత్రలో యువతరం హృదయాల్ని కొల్లగొట్టింది షాలిని పాండే. ఒక్క సినిమాతోనే కావాల్సినంత అభిమానుల్ని సంపాదించుకుంది. ఇటీవలే మహానటి చిత్రంలో సావిత్రి స్నేహితురాలి పాత్రలో తళుక్కున మెరిసిన ఈ సొగసరి ప్రస్తుతం తమిళంలో రెండు చిత్రాల్లో నటిస్తున్నది. ఈ సందర్భంగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి గురించి పలు ఆసక్తికరమైన విషయాల్ని వెల్లడించింది షాలిని పాండే. నాకు పెళ్లంటే ఓ రకమైన ఫోబియా. ప్రస్తుతం పెళ్లి గురించి ఎలాంటి ఆలోచనలు లేవు. కెరీర్‌లో ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సివుంది. ప్రస్తుతం యువత ప్రేమ వివాహాలకే ప్రాధాన్యతనిస్తున్నారు. నా దృష్టిలో అదే బెస్ట్ ఛాయిస్.

ఓ వ్యక్తి గురించి పూర్తిగా తెలుసుకున్నాకే అతనితో వివాహబంధానికి సిద్ధపడటమే మంచిదనుకుంటాను అని చెప్పింది. సినిమాల్లోకి రాకముందే ప్రేమ వ్యవహారాల్లో మీకు బ్రేకప్స్ వున్నాయట కదా అనే ప్రశ్నకు స్పందిస్తూ నేనిప్పటివవరకు ఎవరినీ ప్రేమించలేదు.

అవన్నీ నిరాధారమైన వార్తలు. చిత్రసీమలో ప్రవేశానికి నా తల్లిదండ్రులను ఒప్పించడానికే ఎంతో కష్టపడ్డాను. ఇంకా నాకు ప్రేమించే టైమెక్కడిది? అని సమాధానమిచ్చింది. ప్రస్తుతం షాలిని పాండే తమిళంలో కాదల్ అనే చిత్రంలో నటిస్తున్నది. తెలుగులో వచ్చిన హండ్రెండ్ పర్సంట్ లవ్ చిత్రానికి రీమేక్ ఇది.

# లిప్‌లాక్ వద్దన్నందుకు..



ఈ మధ్య కాలంలో సినిమాల్లో ముద్దుసీన్లు సర్వసాధారణం అయిపోయాయి. కొన్ని సినిమాలకైతే ముద్దు సీన్లే ప్రధానంగా స్టోప్టు రాసుకుంటున్నారు దర్శకులు. మరీ ఇన్ని ముద్దు సీన్లా? అని ఎవరైనా ప్రశ్నిస్తే స్క్రిప్టు డిమాండ్ చేసింది కాబట్టి తప్పలేదని తేగేసి చెబుతున్నారు. ఇలాంటి స్క్రిప్టులతో హీరోయిన్లను సంప్రదించినపుడు వారు ముద్దు సీన్లు చేయడానికి నో చెబితే నిర్దాక్షిణ్యంగా తమ సినిమాలకు దూరం పెడుతున్నారు. తనకూ ఇలాంటి అనుభవమే ఎదురైంది అంటోంది 'ప్రేమమ్' మూవీ ఫేం, మలయాళ బ్యూటీ మడోన్నా సెబాస్టియన్. ముద్దు సీన్లు వద్దన్నందుకు తనకు మూడు పెద్ద సినిమాల్లో అవకావాలు పోయాయని, అయినా సరే ఏ మాత్రం బాధ పడలేదని, ఎందుకంటే తాను అలాంటి సీన్లకు పూర్తి గా వ్యతిరేకమని ఇటీవల పత్రిక ఇంటర్వ్యూలో వెల్లడించింది. నాకు బిడియం ఎక్కువ, బయటివారితో మాట్లాడేందుకు భయపడే తత్వం. తొలిసారి కౌగిలింత సీన్ చేసిన తర్వాత ఏడ్చేశానని ఆమె చెప్పుకొచ్చారు. సినిమాలు చేయగా చేయగా అలాంటి భయం తనలో పోయిందన్నారు. సినిమాల ఎంపికలో ముందుగా కథ నచ్చాలి, ఆ తర్వాత నా పాత్ర ప్రధాన్యత నచ్చాలి. ఈ రెండింటి తర్వాతే దర్శకుడు ఎవరు? పారితోషికం ఎంత? అనే విషయాలకు ప్రాముఖ్యత ఇస్తానని మడోన్నా తెలిపారు. ఎవరితోనైనా ప్రేమలో ఉన్నారా? అనే ప్రశ్నకు మడోన్నా స్పందిస్తూ... ఇలాంటివి తన వ్యక్తిగతమని, వీటిని ఎవరితోనూ పంచుకోవడం తనకు ఇష్టం ఉండదన్నారు. ఏదైనా సమయం వచ్చినపుడు అన్ని విషయాలు తానే బయట పెడతాను అని తెలిపారు.

# అప్పును మరింత పెంచారు

**ఇదేనా కేసీఆర్ ఘనత**

**ప్రభుత్వంపై విశ్వాసం లేదు.. కనకనే 'ముందస్తు'**

**మాజీ మంత్రి డీకే అరుణ నిప్పులు**



హైదరాబాద్ : 16 మంది సీఎంలు చెయ్యని అప్పు, అంతకు రెండింతలు ఒక్క సీఎం కేసీఆర్ చేశారని మాజీ మంత్రి డీకే అరుణ నిప్పులు చెరిగారు. రూ. 69వేల కోట్ల అప్పును 2 లక్షల 21 వేల కోట్ల అప్పుగా చేశారన్నారు. ఇదేనా టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రగతి అంటూ డీకే అరుణ మండిపడ్డారు. పదే పదే టీఆర్ఎస్ వంద సీట్లు గెలుస్తుందని కేసీఆర్ చెబుతున్నారని, మరోసారి కూడా టీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని తెలిసినప్పుడు అధికారదుర్వినియోగానికి పాల్పడుతూ 25 లక్షల మందితో సభ ఎందుకు పెడుతున్నారో చెప్పాలన్నారు. మీ ప్రభుత్వం మీద మీకు ఆత్మవిశ్వాసం లేదు, అందుకే జనం అంతా మీ వెంట ఉన్నారని చూపెట్టడానికే సభలు పెట్టి ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.

టీఆర్ఎస్ మీద ప్రజలకు విశ్వాసం లేదు కాబట్టే, కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నారని అరుణ తెలిపారు. ప్రగతి నివేదన సభకు దాదాపు రూ.300 కోట్లను సభకు ఖర్చుపెడుతున్నారు. టీఆర్ఎస్ పాలనలో అవినీతి లేదు అన్నారు కదా, మరీ ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది అని ప్రశ్నించారు. లెజిస్లేచర్ పార్టీ మీటింగ్‌లో మీరిచ్చిన డబ్బాలో డబ్బులు పెట్టి పంపారని చర్చ జరుగుతోందన్నారు. సభలకు వచ్చే జనాలకు కూలి ఇచ్చే సంప్రదాయం టీఆర్ఎస్ ప్రారంభించిందని మండిపడ్డారు. ట్రాక్టర్లకే 50 కోట్ల ఖర్చు అవుతుందని, అన్నింటినీ కలిపితే దాదాపు 280 నుండి 300 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు.

టీఆర్ఎస్ ఓడిపోతుందని చెప్పడానికి ప్రగతి నివేదన సభనే నిదర్శనమని డీకే ఆరుణ అన్నారు. మీ అధికార బలంతో మళ్లీ అధికారంలోకి వస్తామని కలలు గంటే అది కలగానే మిగిలిపోతుందని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీఆర్ఎస్ ఓటమి ఖాయమన్నారు. మిమ్మల్ని ఇంటికి పంపడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. టీఆర్ఎస్ రైతు బంధు పేరుతో ప్రజా ధనం పెట్టి ఓట్లు కొనే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# క్యాడర్ హిట్.. అమర్ ఫట్..

**జగన్ పాదయాత్ర గొప్ప మొత్తం కార్యకర్తలదే**

**కనీసం కష్టపడని అమర్ ! .. రెండో శ్రేణి లేకపోతే పరిస్థితి ఏమిటో ?**

**ఉత్సవ విగ్రహంగా మారుతున్న గుడివాడ**

**అమర్‌మీద నమ్మకం లేకే ముందస్తు జాగ్రత్త**



అనకాపల్లి: వైకాపాఅధినేత జగన్ మోహన్ రెడ్డి అనకాపల్లిలో రెండు రోజుల పాటు నిర్వహించిన పాదయాత్ర విజయవంతం వెనుక గొప్పదనం మొత్తం కార్యకర్తలదే అని చెప్పుకోక తప్పదు. ఈ పర్యటన విషయంలో వైకాపా పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాధ్ కనీస బాధ్యత వహించాలేదనేది నిస్సందేహం లేదు. కేవలం హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. జగన్ యాత్ర ఎలా జరగాలి? ఎలా అయితే ఆయన పర్యటన అనకాపల్లి ప్రజలను ఆకట్టుకుంటుంది? అనే విషయం అస్సలు పట్టించుకోలేదు. జగన్ రాకకు నాలుగు రోజుల ముందు నుంచి రెండో శ్రేణి నాయకులు కష్టపడి పని చేయడం వల్ల ఈ కార్యక్రమం విజయవంతం అయ్యింది. తప్పితే, అమర్ నాయకత్వ గొప్పదనం ఏమీ లేదు. వైసిపిలో అమర్ కేవలం ఒక ఉత్సవ విగ్రహం అనే సంగతి ఈ తాజా సందర్భం రుజువు చేసింది. క్యాడర్ ఎవరూ తమకు తాముగా వ్యక్తిగత బాధ్యతలు భుజానికి ఎత్తుకోకుండా వదిలేస్తే, జగన్ పర్యటన మరోలా ఉండేది. అంతెందుకు ఒక రకంగా చెప్పాలంటే అమర్ ఒక్కడినీ నమ్ముకుంటే ఈ కార్యక్రమం విఫలం అయ్యేదని ఆ పార్టీ కార్యకర్తలే చెబుతున్నారు. అమర్ మీద నమ్మకం లేక ద్వితీయ శ్రేణి నాయకులు ముందుస్తు జాగ్రత్త పడడం, కార్యకర్తలు పని మానేసి మరీ అధినేత మీద అభిమానంతో తరలి రావడం వలనే రెండు రోజుల పర్యటన విజయవంతం అయింది. అనేది రాజకీయ విశ్లేషకుల అంచనా అధినేత పర్యటనకే పనికిరాని అమర్ ఇక అనకాపల్లి రాజకీయాల్లో ఎలా నెగ్గుకొస్తాడనే విషయంలో సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇకపోతే అనకాపల్లిలో జగన్ రెండో విడత పర్యటన సందర్భంగా కూడా అమర్ ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని క్యాడర్ చెబుతున్నారు. అధినేత మీదే గౌరవం లేని వ్యక్తి ఇక ప్రజలకు ఎలాంటి గౌరవం ఇస్తాడో అర్థం చేసుకోవచ్చు. అయితే జగన్ మీద అనకాపల్లి వైసిపి నేతలకు అపారమైన అభిమానం ఉన్న తరుణంలో వారే ఈ పర్యటన విజయవంతంగా సాగేలా చూసుకుంటున్నారు. ఏది ఏమైనా అధినేత మీదే అభిమానం లేని అమర్ ఇక అనకాపల్లి ప్రజలకు ఎలా ఆధరణ పంచగలడో మరి జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేయాలని పలువురు సూచిస్తున్నారు.

# విభజనపై ఏమంటారు?

**వేర్వేరు హైకోర్టులు ఎందుకు ఏర్పాటు చేయరాదు? ..హైకోర్టు, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు**

న్యూఢిల్లీ: ఉమ్మడి హైకోర్టు విభజనపై ఏపీ ప్రభుత్వానికి, హైకోర్టుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు విభజనపై కేంద్రం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. వేర్వేరుగా ఎందుకు హైకోర్టులు ఏర్పాటు చేయకూడదంటూ పిటిషన్‌లో పేర్కొన్న కేంద్రం.. 2015, మే 1న హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టేయాలని కోర్టును కోరింది.

కేంద్రం తరపున అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించగా, తెలంగాణ తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. హైకోర్టు విభజన ఇక ఎంతమాత్రం జాప్యం కావడానికి వీలులేదని తెలంగాణ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి, విభజన జరగాల్సిందేనని కేంద్ర న్యాయశాఖ తరపున అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ వాదించారు. ఏపీలో హైకోర్టు భవన నిర్మాణాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించగా.. ఇంకా నిర్మాణాలు పూర్తి కాలేదని కేంద్రం తెలిపింది. ఇదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు ముందు రెండు ప్రతిపాదనలు పెట్టింది. ప్రస్తుతం హైకోర్టు భవనంలో ఖాళీగా ఉన్న 24హాళ్లలో ఏపీకి వేరుగా హైకోర్టు ఏర్పాటు చేయవచ్చునని, లేదంటే రెండో ప్రత్యామ్నాయంగా ప్రస్తుత హైకోర్టు భవనాన్ని తాము ఖాళీ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది.

హైకోర్టు విభజన ఆలస్యం కావడం వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, న్యాయమూర్తుల్లో 40శాతం ఉండాల్సిన వాటా కూడా లేదని కోర్టుకు వివరించింది. కేసు వాదనల సమయంలో ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది గిర్వాజరయ్యారు. దీంతో ఏపీ ప్రభుత్వానికి, హైకోర్టుకు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు విభజనపై ఆంధ్రప్రదేశ్ వైఖరి తెలియజేయాలని జస్టిస్ ఏకే సిక్రీ ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను కోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

# సెప్టెంబర్ 12న దీక్ష

- ప్రజల ఆవేదన సభ
- రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ చేయాలి
- తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఆచార్య కోదండరామ్



హైదరాబాద్: అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ సెప్టెంబర్ 12న దీక్ష చేపట్టనున్నట్లు తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఆచార్య కోదండరామ్ స్పష్టం చేశారు. నాలుగేళ్ల తెరాస పాలనలో ప్రజలు సంతృప్తిగా లేరన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానికతను ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పరిగణించాలని కోరారు. ఉద్యోగులకు సంబంధించి సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరారు. బాహ్యావలయ రహదారిని ఇష్టానుసారం మార్పు చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ ఉప ప్రణాళిక నిధుల్లో సగానికి పైగా ఖర్చు చేయలేదని విమర్శించారు. వారిది ప్రగతి నివేదన సభ అయితే, తమది ప్రజల ఆవేదన అని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# కోహ్లీ.. మరో రికార్డు



సౌతాంప్టన్: టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ ఖాతాలోకి మరో రికార్డు వచ్చి చేరింది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా సౌతాంప్టన్‌లో ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో సరికొత్త రికార్డు సృష్టించాడు. అండర్సన్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టిన కోహ్లీ టెస్ట్ కెరీర్‌లో ఆరు వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. అంతేకాదు, కేవలం 119 ఇన్నింగ్స్‌లలోనే ఆ ఘనత సాధించి సచిన్ టెండూల్కర్‌ను వెనక్కి నెట్టేశాడు. 117 ఇన్నింగ్స్‌లలోనే 6 వేల పరుగుల మైలు రాయిని చేరుకున్న సునీల్ గవాస్కర్ ఈ జాబితాలో ముందుండగా, కోహ్లీ రెండో స్థానంలో నిలిచాడు. 120 ఇన్నింగ్స్‌లలో 6 వేల పరుగులు చేసిన టెండూల్కర్ మూడో స్థానానికి దిగజారాడు. ఆ తర్వాతి స్థానాల్లో వీరేంద్ర సెహ్వాగ్ (121), రాహుల్ ద్రవిడ్ (125) ఉన్నారు. అంతర్జాతీయంగా అత్యంత వేగంగా 6వేల పరుగులు సాధించిన తొలి ఆటగాడి రికార్డు ఆస్ట్రేలియా ఆల్‌టైమ్ గ్రేట్ సర్ డొనాల్డ్ బ్రాడ్‌మన్ పేరున ఉంది. బ్రాడ్‌మన్ కేవలం 68 ఇన్నింగ్స్‌లలోనే ఈ ఘనత సాధించాడు.


**LOANS / లోన్స్**

**HAPPY HOMES**

We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,

**94902 33750**


# ప్రధానమంత్రి పదవిలో ఉన్నారు కాబట్టే మోదీకి ఆకర్షణ

దిల్లీ: ప్రధానమంత్రి పదవిలో ఉన్నారు కాబట్టే నరేంద్రమోదీ ఆకర్షణీయంగా కన్పిస్తున్నారని అని భాజపా మాజీ నేత, కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా అన్నారు. దిల్లీలో జరిగిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న యశ్వంత్.. ప్రధానిపై ఈ విధంగా విమర్శలు చేశారు. ప్రధానిగా మోదీ నాయకత్వం, ఆయన నాలుగేళ్ల పాలనపై యశ్వంత్ సిన్హాను ప్రశ్నించగా.. మనకో అలవాటు ఉంటుంది. సాధారణంగా అధికారంలో ఉన్నవారినే ఎక్కువగా ఆరాధిస్తుంటాం. అది మన జాతీయ బలహీనత. ప్రస్తుతం మోదీ మన ప్రధానమంత్రి. అందుకే ఆయన ప్రజాకర్షణ పొందిన వ్యక్తిగా కన్పిస్తున్నారు. అదే ఆయనకు అధికారం లేకపోతే ఆకర్షణీయంగా కన్పించరు. ప్రజలు చూసే తీరు ఇలాగే ఉంటుంది. ఈ అలవాటు నుంచి మనం బయటపడాల్సిన అవసరం ఉంది అని సిన్హా చెప్పుకొచ్చారు. గతంలో ప్రజాకర్షణ పొందిన వ్యక్తులు

### యశ్వంత్‌సిన్హా వ్యాఖ్యలు

కొందరు ఇప్పుడు జైళ్లలో ఉన్నారన్నారు. గత ఎన్డీయే ప్రభుత్వంలో సిన్హా ఆర్థిక, విదేశాంగ శాఖ మంత్రిగా వ్యవహరించారు. ఇటీవల సొంత పార్టీపైనే సిన్హా విమర్శలు చేసిన విషయం తెలిసిందే. నోట్లరద్దు, రాఫెల్ ఒప్పందం వంటి అంశాలపై ప్రధాని మోదీ, భాజపాను విమర్శిస్తూ వార్తల్లో నిలిచారు. ఆ తర్వాత పార్టీ నుంచి సిన్హా వైదొలిగారు.

# అర్హులందరికి సొంత పక్కా గృహాలు ఏర్పాటు

- రాజీవ్‌నగర్, ముత్యమాంబ కాలనీలలో గృహాలకు శంకుస్థాపన
- 43వ వార్డులో 900 గృహాలు నిర్మాణం
- 2022 నాటికి అర్హులందరికీ గృహాలు
- కాలనీలకు అన్ని రకాల మౌలిక సదుపాయలు
- అపార్ట్‌మెంట్ల తరహాలో నిర్మాణం
- సంక్రాంతీ నాటికి పూర్తి చేయాలని అభిలాష
- ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం, చంద్రన్న బీమా, చంద్రన్న కానుక
- ప్రభుత్వ విప్ పి.వి.జి.ఆర్ నాయుడు (గణబాబు)



విశాఖపట్నం: అర్హులందరికీ స్వంత పక్కా గృహాలు ఏర్పాటు చేయనున్నట్లు పశ్చిమ నియోజికవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ పి.వి.జి.ఆర్ నాయుడు (గణబాబు) పేర్కొన్నారు. నాలుగవ జోన్ 43వ వార్డులో సుమారు 900 గృహాలను 9 బ్లాకులలో షేర్‌వాల్ టెక్నాలజీ పద్ధతిలో నిర్మించడానికి శుక్రవారం భూమి పూజ (శంకుస్థాపన) గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్‌నగర్, ముత్యమాంబ కాలనీలలోని పేదలకు పక్కా గృహాలు నిర్మించడం లక్ష్యంగా పేర్కొన్నారు. గృహాలను టాటా సంస్థ, ఏపిటిడ్కో సంస్థల పర్యవేక్షణలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. అన్ని సమస్యలను పరిష్కరించుకొని, జివియంసి కమిషనర్ ఆధ్వర్యంలో నిర్మించుకోవడానికి దోహదపడినట్లు వివరించారు. కాలనీలలో అన్ని రకాల మౌళికసదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

జి+3 అపార్ట్‌మెంట్ల తరహాలో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం ద్వారా 33 రకాల పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నారని, చంద్రన్న భీమా ద్వారా ఎవరైనా ఇంటి యజమాని ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5000/- దహన సంస్కారాలకు, భీమా సొమ్ము పదిరోజుల్లో బ్యాంక్ ఖాతాకు జమచేస్తున్నారని వివరించారు. పేద మహిళల వివాహాలకు, చంద్రన్న కానుక, యస్.హెచ్.జిలకు పదివేల రూపాయలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

స్లమ్ ఏరియాలలో అపార్ట్‌మెంట్స్ తరహా గృహాలను నిర్మించడం, స్వంత స్థలంలో కట్టుకొనే వారికి రూ.2.50 లక్షల సబ్సిడి అందజేయడం జరుగుతోందని వెల్లడించారు.

ప్రజల అదరాభిమానాలు, ఆశీస్సులతో అందరం అభివృద్ధి పథంలో నడవడానికి ప్రణాళికలు రూపకల్పన చేస్తున్నట్లు వివరించారు.

కార్యక్రమానికి యుసిడిపి.డి డి.శ్రీనివాసన్, అధ్యక్షతవహించి కార్యక్రమ లక్ష్యాలను వివరించారు.

కార్యక్రమానికి జివియంసి కమిషనర్ హరినారాయణన్, పి.డి.యుసిడి డి.శ్రీనివాసన్ ఇ.ఇ చిరంజీవి జన్మభూమి వార్డు సభ్యులు శరగడం చంద్రశేఖర్, జోగినాయుడు, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.








VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com